AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
శనివారం 3, మే 2025 | సంపుటి : 15 సంచిక : 188 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్

# హైడ్రా పోలీస్ స్టేషన్‌కు శ్రీకారం

## 8న రేవంత్‌చే ప్రారంభం




వివరాలు 2లో..

# యూఎస్ వీసా కోసం కాన్సులేట్‌కు కేసీఆర్



యూఎస వీసా కోసం మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారని సన్నిహితులు తెలిపారు.

వివరాలు 2లో..

# గవర్నర్‌తో కాంగ్రెస్ నేతల భేటి

## బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరులు కృతజ్ఞతలు



వార్త 2లో

# కేంద్రానికి తెలంగాణ మోడల్

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

ఢిల్లీలో అత్యవసరంగా సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనను అభినందించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వం చేసిన కులగణన గురించి సమావేశంలో ప్రజెంటేషన్ ఇవ్వగా సీడబ్ల్యూసీ హర్షం వ్యక్తం చేసింది . తెలంగాణ ప్రభుత్వం అత్యంత సమర్ధవంతంగా పూర్తి వివరాలతో కులగణనను నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ మోడల్‌ని ఫాలో కావాలని సూచించింది.



వార్త 8లో



# ఫలించిన అమరావతి చిరకాల స్వప్నం

- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి
- 60 వేల కోట్ల పనులకు శంకుస్థాపనలు
- ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నగరంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత.. ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం




ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు.

వివరాలు 2లో..



# నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

వార్త 2లో

# గంగా ఎక్స్‌ప్రెస్ హైవేపై యుద్ధ విమానాల ల్యాండింగ్ డ్రిల్

**లక్నో, అక్షిత ప్రతినిధి :**



యుద్ధవిమానాలు పగటి వేళలలోనే కాకుండా, రాత్రి వేళ్లల్లోనూ ఇక్కడ దిగేందుకు వీలుగా షాజహాన్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించారు. ఇంతవరకూ, ఇదేతరహా అత్యవసర ల్యాండింగ్ డ్రిల్స్‌ను లక్నో–ఆగ్రా, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేలలో నిర్వహించారు. భారత వాయిసేన యుద్ధ విమానాలు అత్యవసర పరిస్థితుల్లో ల్యాండింగ్, టేకాఫ్ తీసుకునేందుకు అవసరమైన డ్రిల్స్ శుక్రవారంనాడిక్కడ ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌పై ఉన్న దాదాపు 3.5 కిలోమీటర్ల స్ట్రిప్‌పై ఈ డ్రిల్స్ చేపట్టారు. దేశ రక్షణ సన్నద్ధతల్లో భాగంగా ఇదొక మైలురాయిగా చెప్పవచ్చు.

# కులగణన సర్వేలో రేవంత్ విజయం

## దీనిని జీర్ణించుకోలేకే కిషన్ రెడ్డి విమర్శలు: జగ్గారెడ్డి



వార్త 4లో



# ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

వార్త 2లో

# హైడ్రా పోలీస్ స్టేషన్‌కు శ్రీకారం

## 8న రేవంత్‌చే ప్రారంభం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

# యూఎస్ వీసా కోసం కాన్సులేట్‌కు కేసీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

యూఎస వీసా కోసం మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారని సన్నిహితులు తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయంలో పాస్‌పోర్ట్ రెన్యువల్ కోసం పత్రాలు సమర్పించారు.. ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నేరుగా అమెరికన్ కాన్సులేట్ కి చేరుకున్న కేసీఆర్ తో పాటు జోగినపల్లి సంతోష్, జీవన్ రెడ్డి ఉన్నారు.. ఈ ఏడాది ఫిబ్రవరి 19 కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి వచ్చిన విషయం తెలిసిందే. పాస్ పోర్ట్ రెన్యువల్ కోసం ఆయన కార్యాలయానికి వచ్చారు. ఆయన తన డిప్లమాటిక్ పాస్‌పోర్ట్ ను సబ్మిట్ చేసి సాధారణ పాస్‌పోర్ట్ ను తీసుకున్నారు. ఇప్పుడుగచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. అమెరికాకు కెసిఆర్ దరఖాస్తు చేశారని సమాచారం.

# గవర్నర్‌తో కాంగ్రెస్ నేతల భేటి

### బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరలు కృతజ్ఞతలు





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే



# ఫలించిన అమరావతి చిరకాల స్వప్నం

- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి
- 60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు
- ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం



అమరావతి, అక్షిత ప్రతినిధి :

ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

### భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం

### అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న పైవంతెన కోసం భూమి సేకరణ ప్రక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ÷-లఫైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు- చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై-టె-క్ సిటీ- కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ-, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు.నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించాలన్నారు. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపించాలన్నారు.

# ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

### అవకతవకలపై కూపీ లాగనున్న ఎసిబి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసులో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్‌సి భూక్య హరిరామ్ ను ఏసీబీ అధికారులు ఐదు రోజులకస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాలేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు- ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు- ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర షోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ఇటీవల వెలువడింది. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లు చెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ఫ్లాట్లు- ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉన్నాయి.



# మంత్రులను మర్యాద పూర్వకంగా కలిసిన యలమంచి ఉదయ్ కిరణ్ టీం..





శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మరియు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ని మినిస్టర్ క్వార్టర్స్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధి భవిష్యత్తుపై సాధారణంగా చర్చ జరిగింది. పార్టీ పటిష్టత, ప్రజల శ్రేయస్సు కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకుని వెళ్ళాలని యలమంచి టీం సభ్యుల కు మంత్రులు సూచించారు. తెలంగాణ మెరుగైన భవిష్యత్తు దిశగా మా ప్రయాణంలో మంత్రి వర్యుల విలువైన సమయం మా కొరకు కేటాయించి మాకు మార్గదర్శనం చేస్తూ, ప్రోత్సహిస్తున్న మంత్రులకు ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# భూ సమస్యలు తీర్చడానికే భూ భారతి చట్టం

## సాంస్కృతిక సారధి టీం లీడర్ శ్రీకాంత్



తిరుమలగిరి/ నాగారం, అక్షిత ప్రతినిధి:-

జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమల్లోకి వచ్చిన భూ భారతి పై నాగారం మండలం డి కొత్తపల్లి గ్రామంలో భూ రికార్డుల్లో తప్పుల సవరణకు ఏడాది వరకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడినారు. త్వరలో కలెక్టర్లు,ఆర్డీవోలకు, సవరణ అధికారాలు ఇవ్వనుంది. మ్యుటేషన్ / సక్సెషన్ : ఎకరాకు రూ. 2,500, పట్టాదార్ పాస్ బుక్: రూ. 300, సర్టిఫైడ్ కాపీ రూ. 10, రికార్డు సవరణ / అప్పీళ్లు రూ. 1000, స్లాట్ రీ షెడ్యూల్ తొలిసారి ఫ్రీ, రెండవసారి రూ 500, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గంజాయి డ్రగ్స్ నిర్మూలన,సన్న బియ్యం పథకంపై ప్రజలకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబాలకు భద్రత చెక్‌లను అందజేసిన సిపి




వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన, కానిస్టేబుల్ నర్సింహా స్వామి కుటుంబానికి 7లక్షల 36వేల, 830రూపాయలు, మరో కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కుటుంబానికి 5లక్షల 87వేల భద్రత విభాగం మంజూరు చేసిన చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, ఎ. ఓ రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

# అనుమతులులేని హాస్పిటల్,అర్హత లేని డాక్టర్లపై చర్య తీసుకోవాలి

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :



అనుమతులు, అర్హతలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషలిటి హాస్పిటల్ మరియు ఆపిల్ స్కాన్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతులమధు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం లో 24-04-2025న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం జరిపిన ఆకస్మిక తనిఖీ లలో గత కొన్ని సంవత్సరాలనుండి అర్హతలు లేకున్నా కుడా ఆపిల్ స్కానింగ్ సెంటర్ పేరు తో రేడియాలాజిస్ట్ ఎం డి గా చాలామాని అవుతు, నిబంధనలకు విరుద్ధంగా ఆపిల్ స్కానింగ్ సెంటర్ నడుపుతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన విషయం బయట పడినప్పటికి ఈరోజు వరకు జిల్లా అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపొవడం అనేక అనుమానలు కలుగుతున్నా యని .ఇదే సూర్యాపేట జిల్లా కేంద్రం లో శ్రీ సాయి గణేష్ మల్టీ స్పెషలిటి హాస్పిటల్ లో డాక్టర్ సందీప్ సైతం ఎం డి డాక్టర్ గా అర్హత లేకున్నా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు హాస్పిటల్ నిర్వహిస్తున్నారని, ఈ రెండు సంఘటన లు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీ లో బయట పడి, సుమారు వారం రోజులు గడుస్తున్నా నేటి వరకు జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోకపోవడం సరి అయిన్ది కాదు అని అన్నారు. వెంటనే ఆపిల్ స్కాన్ సెంటర్ నిర్వాహకుల పై, శ్రీ సాయి గణేష్ మల్టీస్పెషలిటిహాస్పిటల్ పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇక జిల్లా కేంద్రం లో అర్హతలు లేకున్నా, అనుమతులు లేకున్నా ప్రజల జీవితాలతో ఆటలాడుతూ, ప్రజల జీవితాలతో ఇన్ని రోజులు వ్యాపారం చేస్తున్న నిర్లక్ష్యపూరితంగావిధులు నిర్వర్తించిన డిఎంహెచ్ఓపై విచారణజరపాలని కోరారు. ఈ కార్యక్రమం లో గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు ధరావత్ వెంకటేష్ నాయక్, తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర అధికార ప్రతినిది ఏనిగా సంతోష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భాషిపంగు సునీల్, గౌడ విద్యార్థి సంఘము రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, చామకూరి మహేందర్, సిలోజు గౌతమ్,ఓర్స్ మధు పాల్గొన్నారు.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ.....

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వరంగల్, అక్షిత బ్యూరో:



భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, డీఈఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్య పాల్ రెడ్డి,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డాన్ బోస్కో నవజీవన్ లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ డాన్ బోస్కో నవజీవన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమానికి వరంగల్ జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ వసుధ సభ్యుడు మధు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం పిల్లల ఉల్లాసానికి, అభివృద్ధికి వారి లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ఈ శిబిర లక్ష్యమని పేర్కొన్నారు. 1098 అనేది పిల్లలకు అత్యవసర సమయంలో 24 గంటలు చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ చిన్నారుల జీవితాల్లో మార్పు తెచ్చే విలువైన ప్రయాణం ఐతుందని అన్నారు. కార్యక్రమం లో సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఖోషీ,అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్,సిబ్బంది పాల్గొన్నారు.

# మౌళిక అంశాలపై పట్టుసాధిస్తే ఫలితాలు రాబట్టొచ్చు..

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ పీవీఎస్ఎన్ మూర్తి

పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..



ఎంచుకున్న రంగంలోని మౌళిక అంశాలపై లోతైన అవగాహన ఏర్పరచుకుంటే, దానిపై సూక్ష్మ స్థాయిలో పరిశోధన చేపట్టి, మంచి ఫలితాలు రాబట్టవచ్చని ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ పీవీఎస్ఎన్ మూర్తి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో శుక్రవారం 'సూక్ష్మ నాళాలలో న్యూటోనియన్ కాని ద్రవ ప్రవాహంలో నిర్దేశిత ఔషధ లక్ష్యం %-% పీడన పల్సేషన్ ప్రభావం' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అమ్మ కడుపులోని శిశువు ముందుగా శ్వాస తీసుకుంటుందని, ఆ తరువాత ఊపిరితిత్తులు, శ్వాస, అలా ఒక్కో అవయవం ప్రాణం పోసుకుని తమ విధిని తుది శ్వాస వరకు నిర్వస్తుంటాయని చెప్పారు. శ్వాస ఆగిపోయాక కూడా కొంతసేపు గుండె పనిచేసినా, తుది శ్వాస తరువాత ఆ ప్రాణిలో జీవం ఉండదన్నారు. ఓ అంశంపై ఇంత సూక్ష్మమైన వివేచన, అవగాహన ఏర్పరచుకోగలిగితే, ఆ తరువాత వివిధ అంశాలపై మనం చేపట్టే పరిశోధన మంచి ఫలితాలను ఇస్తుందని చెప్పారు. ప్రొఫెసర్ మూర్తి తన ఆకర్షణీయమైన ప్రెజెంటేషన్ లో, రక్తనాళాలలో ద్రావణ వ్యాప్తి యొక్క సంక్లిష్టత, ముఖ్యంగా అయస్కాంత ఔషధ లక్ష్యం, దాని అనువర్తనాలపై దృష్టి పెట్టారు. ఎల్లిస్ మోడల్ తో సహా వివిధ నాన్-న్యూటోనియన్ ద్రవ నమూనాలపై ఆయన విశదీకరించారు. ద్రావణ వ్యాప్తి, మోడలింగ్ లో హై-ఆర్డర్ ప్రాముఖ్యతను వివరించారు. ద్రవాలని పీల్చుకోవడం, హెచ్చు తగ్గుల పీడనం, శరీర త్వరణం వంటి అంశాలు ద్రావణ వ్యాప్తి నమూనాలను గణనీయంగా ఎలా ప్రభావితం చేస్తాయో, లక్ష్య ఔషధ పంపిణీ వ్యవస్థలకు ఆచరణాత్మక చిక్కులతో సహా ప్రొఫెసర్ మూర్తి తన పరిశోధనాంశాలను వివరించారు. ముఖ్యంగా, షీర్ ఒత్తిడి పరామితి అనంతం వైపు మొగ్గు చూపుతున్నందున, ఎల్లిస్ ద్రవ ప్రవర్తన న్యూటోనియన్ ద్రవాలతో కలుస్తుందని పరిశోధనాత్మకంగా నిరూపించారు. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. రెజా అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేసి, సత్కరించారు. పలువురు అధ్యాపకులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రొఫెసర్ మూర్తి వివరణాత్మక జవాబులిచ్చి, వారిని సమాధాన పరిచారు.

# దాతల సహకారంతో మహేష్ బాబుకు 34 వేల రూపాయలు అందజేసిన గ్రామ యువత.

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన యడవల్లి మహేష్ బాబు తల్లిదండ్రులు యడవల్లి సైదులు ప్రమీల గత కొంతకాలం క్రితం చనిపోయారు. అనాధ అయిన మహేష్ బాబుకి గ్రామంలోని యువత జీడిమెట్ల రవి , భార్గవ్ సైదులు ఇద్దరూ వాట్సాప్ ద్వారా మహేష్ బాబు స్థితిగతులను తెలియపరచి, వారి ఫోన్ పే,గూగుల్ పే ద్వారా 34 వేల రూపాయలను దాతల సహకారం ద్వారా సమకూర్చారు. అట్టి మొత్తం డబ్బును గ్రామ పెద్దల సమక్షంలో శుక్రవారం అతనికి అందజేయడం జరిగింది. మహేష్ బాబు టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల హాస్టల్ మిర్యాలగూడలో ఇంటర్ మీడియట్ ఎం.పీ.సీ ఫస్ట్ ఇయర్ లో 447/470 మార్కులతో పాసయ్యాడు. అతనికి ప్రస్తుత విద్యా పరమైన అవసరాల మేరకు ఈ డబ్బుని అందించడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు జీడిమెట్ల రవి లు మాట్లాడుతూ... మహేష్ బాబుకు ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నందమూరి బాబురావు , వల్లంచట్ల మట్టపల్లి రావు , ఇంజమూరి వెంకటయ్య , సిద్ధపంగ సైదులు , పెండెం హరిబాబు , అల్వాల శ్రీధర్ , సిద్ధపంగా సైదులు , కోడి పవన్ , వెంకట నర్సు , ఏసు , రాహుల్ , పొలం చెట్ల భుజంగరావు , నందమూరి నరసింహారావు , తదితరులు పాల్గొన్నారు.




# గీత కార్మిక మహిళలను బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ గీత పనివారాల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:

నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ తాళ్ళ రాంపూర్ గ్రామంలో గీత కార్మికుల కుటుంబాలకు చెందిన మహిళలను శ్రీరామనవమి రోజున గుడిలోకి రాకుండా సాంఘిక బహిష్కరించిన గ్రామ అభివృద్ధి కమిటీల పై చర్యలు తీసుకోవాలని గీత పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవనంలో జరిగిన గీత పనివారల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సాంఘిక బహిష్కరణ చేసిన మహిళల కుటుంబాలకు చెందిన 100కు పైగా ఈతవన%శీ% చెట్లను తగలబెట్టారని మండిపడ్డారు. ఆర్థికంగా నష్టపోయిన వారిని గుర్తించి తక్షణ నష్టపరిహారం ఇవ్వాలని, గ్రామ అభివృద్ధి కమిటీ పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జరిగిన సంఘటనలపై గీత పనివారాల సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ నేతృత్వంలో రాష్ట్ర మంత్రులను కలిసి వినతి పత్రం అందజేశారని ఆయన తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు తక్షణ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గీత పనివారల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు అనంతుల జానయ్య, మహిళా సంఘం నాయకురాలు దేశగాని హేమలత తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# విశాఖ భూములు కారుచౌకగా కట్టబెడుతున్నారు

## సంపాదకీయం...

**ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించాలనే పేరుతో విశాఖలో అత్యంత విలువైన భూములను అతి తక్కువ ధరలకే కట్టబెట్టే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిగమ్నమైంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో విశాఖలోని వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను చడీచప్పుడు కాకుండా కారుచౌకగా కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నది. ఇటీవల టాటా కన్సల్టెన్సీ సర్వీస్ లిమిటెడ్ (టిసిఎస్)కి హిల్ నెంబర్ 3లో 21 ఎకరాల భూములను కేటాయించారు. ఉర్సా కంపెనీకి దాని పక్కన, కాపులుప్పాడలోనూ భూమిని కేటాయించారు. టిసిఎస్ రూ.1370 కోట్ల పెట్టుబడులతో 12 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. టిసిఎస్‌కు ఎకరా 99 పైసలకే కేటాయించినట్లు వార్తలు వచ్చాయి.**




ప్రతిష్టాత్మక టిసిఎస్ ఇట్లాంటి ఒప్పందానికి ఎలా అంగీకరించింది? ఇది ప్రభుత్వం అత్యుత్సాహమా? వాస్తవం ఏంటనేది ప్రజలకు తెలియజేయాలి. ఆ పక్కనే ఉర్సా కంపెనీకి భూములు కేటాయించడం పట్ల కూడా ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. దీనికి ప్రధాన కారణం ఈ కంపెనీని 2025 ఫిబ్రవరి 12న ప్రారంభించారు. దీనికి కార్పొరేట్ గుర్తింపు (రిజిస్ట్రేషన్ నెంబర్ 193897) ఇచ్చారు. రూ.10 లక్షల పెట్టుబడితో ఏర్పడిన కంపెనీ ఇది. రెండు తెలుగు రాష్ట్రాల్లోను వేల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఎలా ఒప్పందం కుదుర్చుకున్నారు? ఈ కంపెనీకి ఇద్దరు మాత్రమే డైరెక్టర్లుగా వున్నారు. ఐటి రంగంలో కనీసం గుర్తింపు లేని కంపెనీ. ఇలాంటి కంపెనీకి టిసిఎస్ పక్కనే కేటాయిస్తే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందనే కుట్ర దాగి వుందా? లేదా ఏ లాభాపేక్షతో ఉర్సాకు భూములు కేటాయించారు? ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వంలో అనుకూలురు వుంటే కోట్లాది విలువ చేసే భూములను పొందవచ్చనేది ఉర్సా ఉదంతం తెలియజేస్తున్నది. ఉర్సా కంపెనీకి కేటాయించిన భూములపై అనేక అనుమానాలను విశాఖ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలను రాష్ట్ర ప్రభుత్వమే ప్రజలకు చెప్పాల్సి వుంది. ఉర్సా కంపెనీకి కేటాయించిన భూమి అత్యంత విలువైన భూమి. ఈ కంపెనీలతో జరిగిన ఒప్పందాలు అత్యంత రహస్యంగా వుంచాల్సిన దుస్థితి ఎందుకు దాపురించింది? మొదట ఎకరా 99 పైసలకే కేటాయించారని ప్రసార మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ప్రభుత్వం వెంటనే ఎకరా 99 పైసలకు కాదని బదులిచ్చింది. ఒక కంపెనీతో ఎం.ఒ.యు కుదుర్చుకున్నప్పుడు ఆ కంపెనీ చరిత్ర తెలుసుకోవాలి. చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేస్తుందా? లేదా? అనే విశ్వాసనీయమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా భూములు కేటాయించినట్లు అర్ధమౌతుంది. ఉర్సా క్లస్టర్ అంతర్జాతీయంగా పేరున్న నిపుణులతో ఏర్పాటయిన కంపెనీ అని, ఈ కంపెనీ రూ.5196 కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేసి 2500 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తురదని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. విశాఖ ఐ.టి పార్కు దగ్గర హిల్ నెంబర్ 3లో 3.50 ఎకరాలు, కాపులుప్పాడలో 56 ఎకరాలు, మొత్తంమీద 60 ఎకరాలు కేటాయించారు. ఈ భూములు వేల కోట్ల రూపాయల ఖరీదైనవి. కాపులుప్పాడలో కేటాయించిన 56 ఎకరాలకు ఎకరా 50 లక్షలకే కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అంటే 28 కోట్లకే కేటాయించారు. హిల్ టాప్‌పై ఉన్న 3.50 ఎకరాలను ఎకరా కోటి చొప్పున 3.50 కోట్లకే భూములు కేటాయించారు. ఇంత కారుచౌకగా ఊరు, పేరు లేని కంపెనీకి కేటాయించడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రభుత్వమే చెప్పాలి. ఇంత అడ్డగోలుగా భూములు కేటాయించి దానిని సమర్ధించుకొనే ప్రయత్నం చేయడం దుర్మార్గమైనది. విశాఖ ఆర్థిక రాజధాని. ఈ ప్రాంత అభివృద్ధికి కీలకమైన భూములు, కొండలను పరిరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. ప్రభుత్వ స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం ట్రస్టీగా వుండి పరిరక్షించాల్సింది పోయి పెట్టుబడిదారులకు లీజుల పేరుతో కారుచౌకగా భూములు కట్టబెడుతున్నారు. భూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ ఆర్కే బీచ్‌లో ఉన్న 13.43 ఎకరాల భూమిని లూలు కంపెనీకి కట్టబెట్టారు. అదాని డేటా సెంటర్‌కు 190 ఎకరాల భూమిని హిల్‌టాప్‌లో కేటాయించారు. గూగుల్ డేటా సెంటర్‌కు తర్లువాడ దగ్గర 250 ఎకరాలు కేటాయిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో కూడా నగరం నడిబొడ్డున విప్రో, సత్యం కంప్యూటర్స్‌కు ఇదే తరహాలో జరిగింది. తరువాత అది టెక్ మహేంద్ర కంపెనీగా మార్పు చెందింది. ఐటి సెజ్ హిల్ టాప్‌లో ఇప్పటికే ఐటి కంపెనీలు ఏర్పడ్డాయి. ప్రభుత్వం కేటాయించిన భూముల్లో ఏర్పడిన కంపెనీల్లో ఎంత మందికి ఉపాధి కల్పిస్తామన్నారు? ఎంత మందికి కల్పిస్తున్నారు? వంటి వివరాలను బహిర్గతం చేయాలి. ఇలావుండగా, ఇటీవల కాలంలో అక్కడే ఉన్న ఐటి కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులకు సరిగ్గా జీతాల చెల్లింపులు జరగడంలేదని ఆందోళనలకు దిగారు. ఉమ్మడి విశాఖ పరవాడ ఫార్మా ఎస్ఇజెడ్, అచ్యుతాపురం ఎస్ఇజెడ్, నక్కపల్లిలో హెటిరో డ్రగ్స్, పాయకరావుపేటలో దక్కన్ కెమికల్స్, మాకవరపాలెంలో అన్‌రాక్ కంపెనీకి (ప్రస్తుతం పెయినరీ) కారుచౌకగా భూములు కేటాయించారు. ఈ కంపెనీల్లో ఎంతమంది స్థానికులకు, ఉత్తరాంధ్ర ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నారో శ్వేతపత్రం ద్వారా ప్రకటించాలి. అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీకి 1000 ఎకరాల భూమిని ఎకరా రూపాయి చొప్పున 99 సంవత్సరాలు లీజుకు ఇచ్చారు. ఆ రోజు శ్రీలంక యాజమాన్యం 60 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని ఎంఒయు చేసుకుంది. కంపెనీ ప్రారంభమై నేటికి దాదాపుగా 20 సంవత్సరాలయ్యింది. ప్రభుత్వాల నుండి అన్ని రాయితీలు తీసుకున్నా ఇచ్చిన ఉపాధి 22 వేల మందికి మాత్రమే. అతి తక్కువ జీతాలు ఇస్తూ దోపిడీ చేస్తున్నారు. ఇప్పుడు దాని పేరు బ్రాండిక్స్ బదులు ఆదిస్తాన్‌గా మార్చుకుంది. రాయితీలు కావాలంటే ప్రైవేట్ కంపెనీలు ఎన్ని జిమ్మికులు చేయాలో వారికి తెలుసు. కాని రాష్ట్ర ప్రభుత్వం కంపెనీలకు రాయితీలు ఇవ్వకపోతే కంపెనీలు రావని తెగేసి చెబుతున్నది. అందుకే భూములు కేటాయిస్తున్నామని ఎదురుదాడి చేస్తోంది. కంపెనీలకు భూములు కేటాయించటం మా ప్రభుత్వమే కాదు. గత ప్రభుత్వం కూడా ఇలాగే వ్యవహరించిందని ప్రచారం చేస్తున్నారు. గతంలో విశాఖ భూములపై రెండు ప్రభుత్వాలు వేసిన రెండు సిట్‌ల నివేదికలను నేటికీ బహిర్గతం చేయలేదు. దీనికి కారణం, విశాఖ భూములు కాజేసినదానిలో ఎవరి వాటా వారికి వుండి వుంటుందన్నది జనాంతికం. ఎ.పి పారిశ్రామికంగా పురోభివృద్ధి చెందాలంటే, ఉపాధి అవకాశాలు రావాలంటే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించడమే కీలకమైనది. నేడున్న కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం మద్దతు చాలా కీలకమైనది. కూటమి ప్రభుత్వం ఒత్తిడి తీసుకొస్తే ప్రత్యేక హెూదా సాధించవచ్చు. ఫలితంగా అనేక కంపెనీలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలున్నాయి. తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి పూనుకోవచ్చు.

# కులగణన సర్వేలో రేవంత్ విజయం

### దీనిని జీర్ణించుకోలేకే కిషన్ రెడ్డి విమర్శలు: జగ్గారెడ్డి

**హైదరాబాద్, అక్షిత బ్యూరో:**

కులగణన విషయంలో తెలంగాణ బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో బీజేపీ, సీపీఐ, బీఆర్ఎస్ కూడా పాల్గొన్నట్లు– తెలిపారు. క్షేత్ర స్థాయికి సర్వే వెళ్ళిందని.. కిషన్ రెడ్డి ఈ విషయం తెలుసుకోవాలన్నారు. ఇంటింటికి అధికారులు వెళ్లి సర్వే చేశారన్నారు. కుల గణనపై కిషన్ రెడ్డి విమర్శలపై స్పందిస్తూ..దీనిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కులగణనలో రేవంత్ సక్సెస్ అయ్యాడు కాబట్టి డైవర్ట్ చేసి బురద జల్లే ప్రయత్నం చేయకండన్నారు. 100 శాతం సర్వే సక్సెస్ ఫుల్ గా జరిగిందని.. గవర్నర్ కూడా ఆమోదముద్ర వేశారన్నారు. అంటే సర్వే సరిగా జరిగింది అనే కదా..? అని అన్నారు. సర్వే జరిగిన నెల రోజుకు కిషన్ రెడ్డి తెలంగాణలో లేరని అనుకుంటా అన్నారు. అందుకే ఆయనకు కుల గణన మీద పూర్తిస్థాయిలో అవగాహన లేదని జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో మీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని.. వాళ్ళు కూడా మద్దతు ఇచ్చినట్లు– తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యేల మీద కూడా అనుమానం ఉందా..? అని ప్రశ్నించారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ కోసం మళ్ళీ సమయం పొడిగించారు కదా..? అన్నారు. కిషన్ రెడ్డి మాటలు నమ్మకండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కిషన్ రెడ్డికి సెంట్రల్ పార్టీ మొట్టికాయలు వేసిందని.. అందుకే ఈ మధ్య తరచూ ప్రకటనలు ఇస్తున్నారన్నారు. కేంద్రం నిర్ణయం తీసుకునే సమయంలో ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రాజకీయ విమర్శలు మానుకోండన్నారు.

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

### నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, అక్షిత బ్యూరో:**

తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి 'దోస్త్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మొదటి దశలో మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు చేస్తారు. రెండోదశలో మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తుల స్వీకరణ చేపడతారు. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడోదశలో జూన్ 13 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 23న సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు. జూన్ 30 నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అవుతాయి.

# పదో తరగతి,ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానం

**వరంగల్,అక్షిత బ్యూరో:**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాల్లోని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు, అదేవిధంగా ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్లో బుధవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు.వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో పరీక్షల పట్ల భయం పారద్రోలి ప్రోత్సహించుటకు గాను ప్రత్యేకంగా రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దావత్ ఇస్తానని చెప్పిన క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ అభినందన సభలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలసి కేక్ కట్ చేసిన అనంతరం విద్యార్థులను జ్ఞాపికలు, శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ టాపర్లు, వారి తల్లిదండ్రులు అసాధారణమైన ప్రతిభ కనబడుచుటకు కష్టపడి సాధించిన లక్ష్యం, అనుభవాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులునిరంతర నైపు ణ్యం, వ్యక్తిత్వ వికాసంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం తరఫున అందించవలసిన సాయం తప్పకుండా అందిస్తామని పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సహిస్తూ వాళ్ళను ఉన్నత శిఖరాలకు చేరుకొనుటకు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పిల్లలకు భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొనుటకు జిల్లాలో రిటైర్డ్ హెడ్మాస్టర్లు, అపార అనుభవం కలిగిన వారితో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించినందున 10వ తరగతి ఉత్తీర్ణత లో గతంలో కంటే మెరుగైన ఫలితాలు తీసుకు రాగలిగామని అన్నారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని, జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని అన్నారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి డిఇఓ జ్ఞానేశ్వర్, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి వివిధ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల , తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# వైభవ్ సూర్యవంశీ డకౌట్



**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025కి ముందే సంచలనంగా మారిన 14 ఏళ్ల పిల్లాడు వైభవ్ సూర్యవంశీ. తనకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకంటూ మొన్న సెంచరీ బాదేశాడు. గుజరాత్ స్టార్ బౌలర్స్ ను ఎదుర్కొంటూ చిచ్చరపిడుగులా చెలరేగాడాడు. మరో సచిన్ వచ్చాడు, సెహ్వాగ్ కనిపించాడంటూ ఇంటర్నెట్ ని ఒక్కరోజులో అల్ల కల్లోలం చేసిపారేశారు. దాంతో చిన్నోడికి దిష్టి తగిలి, మరుసటి మ్యాచ్‌లోనే డకౌట్ అయ్యాడు వైభవ్ సూర్యవంశీ. భయం అనేదే లేకుండా మొన్నటి గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ లో అంతర్జాతీయ స్థాయి బౌలర్లను వైభవ్ సూర్యవంశీ ఓ ఆటాడుకున్నాడు. 11 సిక్సర్లు బాదిన ఆ బుడ్డోడు 35 బంతుల్లోనే సెంచరీ చేసి తన వైభవాన్ని మొదలుపెట్టాడు. ప్రపంచ క్రికెట్ కు తన పేరు ను పరిచయం చేయడం కాదు గుర్తుంచుకునేలా చేశాడు. సోషల్ మీడియాతో పాటు బయట సైతం ఎటు చూసినా వైభవ్ సూర్యవంశీ పేరు మార్మోగిపోయింది. దాంతో మరుసటి మ్యాచ్ లో మరో మంచి ఇన్నింగ్స్ ఆడతాడేమో అనుకుంటే ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్ లో డకౌట్ అయిపోయాడు. భారీ స్కోరు మ్యాచ్ లో వైభవ్ బ్యాట్ ఝులిపిస్తే జట్టుకు ప్రయోజనం అనుకుంటే దిష్టి తగిలి ఖాతా తెరవకుండానే ఔటైపోయాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ విసిరిన 218 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు రాజస్తాన్ రాయల్స్ మరో ఓపెనర్ యశస్వి జైశ్వాల్ తో కలిసి బరిలోకి దిగిన సూర్యవంశీ ముంబై బౌలర్ దీపక్ చాహర్ బౌలింగ్ లో విల్ జాక్స్ క్యాచ్ పట్టడంతో సున్నా కే పెవిలియన్ చేరాడు. దాంతో కాస్త నిరాశగా, డల్ ఫేస్ పెట్టుకుని డగౌట్ కు వెళ్లాడు సూర్యవంశీ. అంత చిన్న ఏజ్ లో ఎంతో సాధించిన అతడిపై ఒత్తిడి పెంచడం, భారీగా ఆశించడంతో మనమే కారణమా అని ఫ్యాన్స్ అంతా భావించేలా పరిస్థితి తయారైంది. రాజస్తాన్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా అభిమానులను, క్రికెటర్లను ఈ విషయంపై సున్నితంగా వారించాడు. ప్రెస్ మీట్ లో తనను 19 ప్రశ్నలు అడిగితే అందులో 17 ప్రశ్నలు వైభవ్ సూర్యవంశీ గురించే అడిగారు. ఇంత చిన్న వయసులో వైభవ్ పై అంత అటెన్షన్ అవసరం లేదని, ప్రెజర్ పెంచటం తగదన్నాడు ద్రావిడ్. అతడు ఇంకా నేర్చుకోవాలని, తనను స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసేలా వదిలేయాలని సూచించాడు. వైభవ్ బ్యాటింగ్ టెక్నిక్ సంగతి తను చూసుకుంటానని ద్రావిడ్ హామీ ఇచ్చాడు. సెంచరీ కొట్టిన నెక్ట్స్ మ్యాచ్ వైభవ్ సూర్యవంశీ డకౌట్ అవుతాడని ఎవరూ ఊహించలేదు. కానీ వయసుకు మించిన అంచనాలు, అనుభవానికి మించిన ఒత్తిడి.. ఒక్క మాటలో చెప్పాలంటే బాలుడికి దిష్టి పెట్టేయడంతో డకౌట్ అయ్యాడని క్రికెట్ ప్రేమికులు అంటున్నారు.



## గర్ల్ ఫ్రెండ్‌ను పరిచయం చేసిన ధానవ్

**అక్షిత ప్రతినిధి :**

భారత మాజీ విధ్వంసక ఓపెనర్ శిఖర్ ధావన్ తన ప్రేయసిని లోకానికి పరిచయం చేశాడు. ఐర్లాండ్ కు చెందిన సోఫీ షైన్ తన గర్ల్ ఫ్రెండ్ అని తాజాగా ఒక పోస్టులో ఆమెతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశాడు. దాని కింద మైలవ్ అని రాశాడు. దీంతో వీరిద్దరి మధ్య ఉన్న ఊహాగానాలకు చెక్ పడింది. గత చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా సోఫీతో కలిసి ధావన్ చమక్కుమన్నాడు. దీంతో ఆమె ఒక్క సారిగా టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఆమె ఎవరా..? అని చాలామంది సెర్చ్ చేశారు. ఐర్లాండ్ కు చెందిన వ్యక్తి అని అప్పట్లోనే చాలామంది కనిపెట్టేశారు. అయితే దీనిపై ఇప్పటివరకు ధావన్ ఎలాంటి సమాధానం చెప్పలేదు. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో కూడా ఇదే విషయంపై ఒక ప్రశ్న ఎదురుకాగా, తెలివిగా ఆన్సర్ చెప్పిన ధావన్ సోఫీ గురించి వెల్లడించలేదు. తన రూంలో ఉన్న అత్యంత అందమైన వ్యక్తి తన గర్ల్ ఫ్రెండేనని చెప్పాడు. అయితే ఆమె పేరును వెల్లడించలేదు. అయితే తాజాగా తన గర్ల్ ఫ్రెండ్ గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రపంచానికి చాటేలా చేశాడు. గత చాంపియన్స్ ట్రోఫీకి ఐసీసీ తరపున అంబాసిడర్ గా నియామకమైన ధావన్.. దుబాయ్ లో ఉన్న భారత జట్టును కలుసుకునేందుకు వచ్చాడు. అప్పట్లో సోఫీ తళుక్కుమనగా, మిస్టరీ వుమెన్ అని ఆమె గురించి చాలా చర్చ జరిగింది. అప్పటి నుంచి దీనిపై ధావన్ సైలెంట్ గానే ఉన్నాడు. అయితే తాజాగా సోషల్ మీడియాలో పోస్టుతో దీనిపై ధావన్ క్లారిటీ ఇచ్చాడు. దీనిపై అటు సోఫీతోపాటు ఇటు క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ కూడా లైకిచ్చాడు. ఇక సోఫీ షైన్ కు ఇన్‌స్టాగ్రామ్‌లో 134%ఖ% ఫాలోవర్లు ఉండగా, లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం ఆమె 2018 నుండి నార్తర్న్ ట్రస్ట్ కార్పొరేషన్‌లో పని చేస్తోంది. ప్రస్తుతం ప్రొడక్ట్ కన్సల్టేషన్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. ఆమె ఐర్లాండ్‌లోని లిమెరిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీని పూర్తి చేసింది. కాజిల్‌రాయ్ కాలేజీలో కూడా విద్యాభ్యాసం చేసింది. శిఖర్ ధావన్ 2012లో ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ఆయేషాను వివాహం జరిగింది. 2023 అక్టోబర్‌లో ఢిల్లీ హైకోర్టు ధావన్- ఆయేషాకు విడాకులు మంజూరు చేసింది.

# హైదరాబాద్ ఆఫీస్ ఖాళీ

**వృథాగా 284 లక్షల చదరపు అడుగుల్లో కార్యాలయ స్థలాలు**

**దేశంలోనే అత్యధికం.. ఆ తర్వాత ఢిల్లీ-ఎన్‌సీఆర్**

**అద్దెకు పెద్దగా ఆసక్తి చూపని కార్పొరేట్లు : వెస్టియన్**

**ఈ నగరానికి ఏమైంది. అవును.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను చూస్తే ఇలాంటి ప్రశ్నలే తలెత్తుతున్నాయిప్పుడు.**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్‌లో కార్యాలయ స్థలాలకు పెద్దగా ఆదరణే లేకుండాపోయింది. ఒకప్పుడు దేశంలోని ప్రధాన నగరాలను వెనక్కినెడుతూ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో దూసుకుపోయిన రాష్ట్ర రాజధాని నగరానికి ఇప్పుడు డిమాండ్ కనిపించడం లేదు. ఏడాదిన్నర క్రితం వరకు హైదరాబాద్‌లో ఆఫీస్‌ను ఏర్పాటు చేసేందుకు ఉత్సాహం చూపిన కార్పొరేట్లు.. ప్రస్తుతం ఆసక్తి చూపించడం లేదు. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ విడుదల చేసిన తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం.

## 284 లక్షల చదరపు అడుగుల్లో..

దేశంలోని 7 ప్రధాన నగరాల ఆఫీస్ స్పేస్ మార్కెట్‌పై వెస్టియన్ సర్వే చేసింది. దీని వివరాల ప్రకారం హైదరాబాద్‌లోనే గరిష్ఠంగా కార్యాలయ స్థలాలు వృథాగా పడిపోయి ఉన్నట్టు తేలింది. ఏకంగా 284 లక్షల చదరపు అడుగుల్లో ఆఫీస్ స్పేస్ ఖాళీగా ఉన్నదని వెస్టియన్ ఈ సందర్భంగా వెల్లడించింది. ఈ ఏడాది మార్చి నాటికి హైదరాబాద్‌లో మొత్తం అందుబాటులో ఉన్న ఆఫీస్ స్పేస్ 1,620 లక్షల చదరపు అడుగులు. ఇందులో 284 లక్షల చదరపు అడుగులు ఖాళీగానే ఉన్నది. ఇది మొత్తం స్టాక్‌లో 17.5 శాతానికి సమానం. కార్పొరేట్ కంపెనీలు అద్దెకు తీసుకొనేందుకు పెద్దగా ఆసక్తి చూపట్లేదని వెస్టియన్ పేర్కొన్నది. కాగా, గతంలోనూ ఆయా నగరాల్లో ఆఫీస్ స్పేస్ ఖాళీలుండేవి. అయితే హైదరాబాద్‌లో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి కనిపించేది. దాంతో ఆఫీస్ స్పేస్ గిరాకీలో నగరం ఎప్పుడూ టాప్‌లో ఉండేది. మిగతా నగరాలతో పోల్చితే లీజింగ్ పెద్ద ఎత్తున జరిగేది మరి. కానీ మారిన పరిస్థితులతో ఇప్పుడు ఖాళీల్లో టాప్‌లో ఉంటున్నది.


## ఆగిన కొత్త నిర్మాణాలు

ఇప్పటికే నిర్మాణం పూర్తయ్యి అందుబాటులో ఉన్న ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ అంతంతమాత్రంగానే ఉండటంతో కొత్త నిర్మాణాలు దాదాపుగా ఆగిపోయాయి. రియల్టర్లు, ఆఫీస్ స్పేస్ నిర్మాణ కంపెనీలు నూతన ప్రాజెక్టులకు దూరంగా ఉంటున్నాయి. ఫలితంగా సిమెంట్, ఉక్కు, ఇతర నిర్మాణ అనుబంధ రంగాలు కుదేలయ్యాయి. వాటిమీద ఆధారపడుతున్న పరిశ్రమలు, వ్యాపారులు, ఉద్యోగులు, కూలీల భవిష్యత్తు ఆందోళనలో పడింది. నిజానికి హైదరాబాద్‌లో ఖాళీగా ఉన్న కార్యాలయ స్థలాలు మునుపు ఇంకా ఎక్కువ (19 శాతం)గానే ఉండేవి. కానీ కొత్త ప్రాజెక్టులు రాకపోవడంతో ఇవి కాస్త తగ్గాయి. కాగా, హైదరాబాద్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్‌కతా, పుణె నగరాలపై వెస్టియన్ సర్వే చేసింది.

దేశంలోని ప్రధాన నగరాల్లో హైదరాబాద్‌లోనే అత్యధికంగా ఆఫీస్ స్పేస్ ఖాళీలు. ఆ తర్వాత ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఉన్నాయి. బెంగళూరు (2,805 లక్షల చదరపు అడుగులు) తర్వాత ఎక్కువగా ఆఫీస్ స్పేస్ అందుబాటులో ఉన్నది హైదరాబాద్ (1,620 లక్షల చదరపు అడుగులు)లోనే. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో జోరుగా డిమాండ్-సైప్లై. ఇప్పుడు డిమాండ్ లేకపోవడంతో సైప్లై కూడా ఆగిపోయింది. ఈ ఏడాది జనవరి-మార్చిలో దేశీయంగా ఆఫీస్ స్పేస్ లీజింగ్ 34 శాతం పెరిగి 179.6 లక్షల చదరపు అడుగులకు చేరిక. జీసీసీలు, ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, బ్యాంకింగ్, ఆర్థిక, బీమా రంగాల నుంచి కనిపించిన డిమాండ్.

## బీఆర్ఎస్ హయాంలోనే బాగుబాగు

ఉమ్మడి రాష్ట్రంలో నత్తనడకన సాగిన అభివృద్ధి.. విభజన అనంతరం తెలంగాణలో పరుగులు పెట్టింది. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయాలు అన్ని రంగాలను బలపర్చాయి. ఐటీ, ఫార్మా, ఆటో, ఏవియేషన్, డిఫెన్స్ ఇలా కీలక రంగాలు వృద్ధిపథంలో పయనించాయి. ఇది ఇక్కడి నిర్మాణ రంగానికి ఊహించని స్థాయిలో డిమాండ్‌ను తెచ్చిపెట్టింది. ముఖ్యంగా ఆఫీస్ స్పేస్‌కు గిరాకీని అమాంతం పెంచేసింది. దేశ, విదేశీ సంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు భారీగా ముందుకొచ్చాయి. భారత్‌లోకి రావాలంటే హైదరాబాద్‌నే ప్రధాన కేంద్రంగా చేసుకోవాలన్నంతగా డిమాండ్ నెలకొన్నదంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. ఈ క్రమంలోనే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి అనేక సంస్థలు హైదరాబాద్‌లో బడాబడా ఆఫీసులను తీసుకొచ్చాయి. మరెన్నో స్టార్టప్‌లూ కొలువుదీరాయి. ఫలితంగా ఆఫీస్ మార్కెట్ వేగంగా విస్తరించింది. దాదాపు పదేండ్ల టీఆర్ఎస్, బీఆర్ఎస్ పాలనలో ఇలాగే సాగిందంతా. కానీ రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో అంతా తలకిందులైంది. ఏడాదిన్నరగా పెట్టుబడులు రాక మార్కెట్‌లో స్తబ్ధత నెలకొన్నది. అందుకు ఆఫీస్ స్పేస్ మార్కెట్ అద్దం పడుతున్నది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## వాహన విక్రయాలు అంతంతే

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మార్కెట్ పరిస్థితులు నిరుత్సాహకరంగా ఉన్నప్పటికీ గడిచిన నెలలో వాహన విక్రయాలు ఆశించిన స్థాయిలో నమోదయ్యాయి. కార్ల తయారీలో అగ్రగామి సంస్థలు మారుతి సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా విక్రయాలు పెరగగా.. టాటా మోటర్స్, హ్యుందాయ్ సేల్స్ తగ్గుముఖం పట్టాయి. అయినప్పటికీ మహీంద్రా రెండో స్థానానికి, టాటా మోటర్స్ మూడో స్థానానికి ఎగబాకింది. కానీ, రెండో స్థానంలో కొనసాగిన హ్యుందాయ్ ఈసారి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నది. మారుతి అమ్మకాలు ఏడు శాతం అధికమయ్యాయి.



## రాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ ఆర్

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి :**



తుదిశ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని కోరుకునే వల్లపుదాసు రాములు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త వల్లపుదాసు రాములు(79) గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై ఎండలకు తాళలేక శుక్రవారం మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తోపుచర్ల



గ్రామానికి చేరుకొని వల్లపుదాసు రాములు మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మృతుని భార్య వల్లపుదాసు వేస్తేరా తోపాటు కుమారులు వల్లపుదాసు కోటయ్య,యేసు, సతీష్, లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి, గ్రామ పంచా యతీ తాజామాజీ సర్పంచ్ మంగ యాదగిరి, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, గౌని నిరంజన్ వల్లపుదాసు జనార్ధన్, దేవయ్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఎండలకు తట్టుకోలేక మృతిచెందిన మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపు దాసు రాములు మృతదేహాన్ని బిఆర్ఎస్ నాయకులు షేక్ మౌలాలి, గడ్డం శ్యాంసుందర్ రెడ్డి వల్లపుదాసు ధనయ్య, సోమయ్య, ప్రభాకర్,రవి, ప్రతాప్, సురేందర్,వెంకన్న, తదితరులతోపాటు బీమ్ సోల్జర్స్ ఫౌండేషన్ తోపుచర్ల సభ్యులు వల్లపుదాసు ప్రణవ్,శ్రీకాంత్, చంటి, చింటు, రవి, నవీన్ ,శ్రవణ్, పాల్గొన్నారు.

## ఎర్లీ బర్డ్ స్కీం 7వరకు పొడిగింపు

**మిర్యాలగూడ, మే 2 అక్షిత ప్రతినిధి :**



రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎర్లీ బర్డ్ స్కీం ను ఈ నెల 7వరకు పొడిగించారని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ విలేఖరులకు శుక్రవారం తెలిపారు. ఎర్లీ బర్డ్ స్కీంలో భాగంగా ఆస్తిపన్ను ముందస్తుగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశాన్ని ఈ నెల 7వరకు పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మిర్యాలగూడ ప్రజలు తమ ఆస్తి పన్ను ముందుగా చెల్లించి రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దైన వరి ధాన్యం

### - అయోమయ స్థితిలో రైతన్నలు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం కురవడంతో వాతావరణం చల్లబడడంతో ఒక్కసారిగా జనం ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతన్నలకు ఇబ్బందులు తప్పడం లేదు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుందామని ధాన్యం కేంద్రాలకు తీసుకువచ్చారు. వర్షంతో కొంత ధాన్యం తడవడంతో రైతన్న ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతుల ధాన్యం మ్యాచరు వచ్చి వారం పది రోజులు గడుస్తున్నప్పటికీ ధాన్యం కొనుగోలు చేయట్లేదని రైతులు ఆరోపిస్తున్నారు. మధ్య దళారుల దందా హవా నడుస్తుందని రైతులు తెలిపారు. సిబ్బంది మాత్రం లారీల కొరత ఉందని, చేతులు దులుపుకుంటున్నారు. ఎటు చూసినా రైతన్న మాత్రం నష్టపోతున్నాడు తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## మరోమారు ప్రత్యేకత చాటుకున్న ఎంపి కలిశెట్టి

**అమరావతి, అక్షిత బ్యూరో :**

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం పసుపు రంగు సైకిల్ మీద 'సైకిల్ యాత్రగా' అమరావతి సభా ప్రాంగణానికి బయలుదేరారు. రైతుకు నిదర్శనగా, తెలుగుదేశం పార్టీకి నిదర్శనగా సైకిల్ యాత్ర చేసుకుంటూ ఎంపీ కలిశెట్టి సభా ప్రాంగణానికి బయలుదేరారు. ఒక ఎంపీగా, నగర పౌరుడుగా, రైతుబిడ్డగా, తెలుగుదేశం పార్టీలో ఎంపీగా ఉన్నందుకు గర్విస్తున్నాను అని అన్నారు. రాజధాని అమరావతి ప్రపంచంలోనే కీలకపాత్ర పోషిస్తుందని ఎంపీ కలిశెట్టి చెప్పుకొచ్చారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ... 'వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా మూడు ముక్కలాట ఆడింది. మన రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితికి తీసుకువచ్చాడు వైఎస్ జగన్. మళ్లీ అమరావతికి పునర్ వైభవం వచ్చింది. రాజధానిలో అభివృద్ధి పనులు శరవేగంగా రూపొందుతున్నాయి. అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ప్రధాని మోడీ రావడం శుభపరిణామం. విజయనగరంలో ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ నిర్మాణం, పలు నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయి. ఒక ఎంపీగా, నగర పౌరుడుగా, 'గర్విస్తున్నాను' అని చెప్పారు.


# వివిధ దేశాల సుందరీమణుల వరంగల్ సందర్శనకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**




ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన వరంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలనిహనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన వరంగల్ సందర్శన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇతర అధికారులతో సందర్శన ఏర్పాట్లు, భద్రత, పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ సంస్థ షోబోట్ ప్రతినిధులు వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు సందర్శించే ప్రదేశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వరంగల్, హనుమకొండ,జిల్లాల కలెక్టర్లుడాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుండి హనుమకొండ హరిత కాకతీయ హెూటల్ కి చేరుకుంటారని, అక్కడ వారికి స్వాగతం, బతుకమ్మ ఆట పాట కార్యక్రమం ఉంటుందన్నారు. వారి రాక సందర్భంగా పోలీస్ భద్రత పటిష్టంగా ఉండాలని అన్నారు. హరిత కాకతీయ నుండి వేయి స్థంబాల దేవాలయానికి చేరుకుని దైవ దర్శనం చేసుకుంటారని, ఆలయం వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని, ఆలయ విశిష్టతను తెలియజేసేందుకు గైడ్ అందుబాటులో ఉండాలన్నారు. అక్కడ ఫోటో షూట్, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ షో బోట్ ప్రతినిధి , పోలీస్, పర్యాటక, ఇతర అధికారులతో చర్చించారు. చారిత్రక వేయి స్థంభాల దేవాలయం సందర్శన అనంతరం ఫోర్ట్ వరంగల్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆ తదుపరి హరిత కాకతీయ కు చేరుకుని డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్ జోన్ డీసీపి అంకిత్ కుమార్, ఏఎస్పీ మనన్ భట్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, పర్యాటకశాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైస్కూల్ కేటాయించిన స్థలం పై వాటర్ వర్క్స్ అధికారులు.. ఆటంకం.



### 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వ పాఠశాలకి కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన.. వాటర్ వర్క్స్ అధికారులు మాత్రం 20 గుంటల స్థలం మాదే అని ఆటంకం చేస్తున్న అధికారులు..



### డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ డిస్టిక్ లా ఆఫీసర్లకు పరిశీలన చేయాలని ఫిర్యాదు పత్రం అందజేత ఆకుల సతీష్ బృందం..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

బాచుపల్లి ప్రభుత్వ పాఠశాల నందు నూతనంగా 16 క్లాస్ రూముల నిర్మాణానికి సాఫ్ట్వేర్ కంపెనీ ముందుకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ స్థలం కోసం విద్యాశాఖ అధికారులు మరియు మేము పలుమార్లు ఫిర్యాదు మేరకు కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎమ్మార్వో చొరవ వల్ల సర్వే చేసి, వాటర్ వర్క్స్ కి కేటాయించిన ఎకరం స్థలం కన్నా ఎక్కువ ఉన్న 20 గుంటల స్థలాన్ని ప్రభుత్వ పాఠశాలకి కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన, వాటర్ వర్క్స్ అధికారులు మాత్రం 20 గుంటల స్థలం మాదే అని, నూతన క్లాస్ రూంలో నిర్మాణం చేయకుండా అడ్డుకోవడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ హరిప్రియ మరియు డిస్టిక్ లా ఆఫీసర్ చంద్రావతి కలిసి వివరించగా వారు వాటర్ వర్క్ అధికారులతో మాట్లాడటం కాకుండా, తక్షణమే స్కూలు నందు కార్పొరేట్ సోషల్ రెస్పాండ్బులిటి కింద వి ఐ ఆర్ టి యు ఈఎస్ కంపెనీ క్లాస్ రూమ్ల నిర్మాణానికి స్థలం హద్దులు చూపించాల్సిందిగా ఆర్డీవోకి ఆదేశించడం జరిగింది. ఈసందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రజలకి తగినంత మంచినీరు అందించడం చేతగాని వాటర్ వర్క్స్ అధికారులు, నీళ్లు సరిగా పంపిణీ చేయకుండా మినిమం బిల్లు వసూలు చేసే మరియు ట్యాంకర్ ద్వారా బిజినెస్ చేసే వాటర్ వర్క్స్ అధికారులు పేద పిల్లల చదువుల కోసం 16నూతన క్లాస్ రూమ్ల కార్పొరేట్ సంస్థ నిర్మాణానికి ముందు వస్తే, వాటర్ వర్క్స్ అక్రమంగా ఆక్రమించుకున్న 20 గుంటల స్థలం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఒకవేళ క్లాస్ రూమ్ ల నిర్మాణానికి ముందుకు వచ్చిన సంస్థ వెనకకు వెళ్తే వాటర్ వర్క్స్ ఆఫీస్ ముట్టడిస్తామని, పేదలు చదువుకునే ప్రభుత్వ పాఠశాల క్లాస్ రూముల నిర్మాణాన్ని ఇబ్బందులు కలిగిస్తే వాటర్ వర్క అధికారులను ఉపేక్షించమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

### వంద పాకిస్థాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం

**అమరావతి, అక్షిత బ్యూరో :**

ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్ట్‌లకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థయిర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదే లే అన్నారు. గత ప్రభుత్వం దొంగకేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది. ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి అన్ స్టాపబుల్ అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఇలాంటి రోజొస్తుందని ముందే ఊహించా

'సోషల్ మీడియాపై ప్రజల్లో పెరిగిపోతున్న వ్యామోహం చూసి ఇలాంటి రోజు ఒకటొస్తుందని నేను ముందే ఊహించా.' అన్నారు బాలీవుడ్ నటి తాప్సీ పన్ను. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ మిషా అగర్వాల్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం ప్రస్తుతం బీటౌన్‌లో చర్చనీయాంశమైంది. ఆన్‌లైన్‌లో తనని అనుసరించే వారి సంఖ్య తగ్గడం వల్లే మిషా ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ విషయంపై తాప్సీ తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 'కుటుంబ సభ్యులు చూపిస్తున్న ప్రేమకంటే ఆన్‌లైన్ ప్రేమపైనే జనాలు ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు. మనిషికి జీవితానికి మించింది వేరొకటి ఉండ దు. కానీ జీవితం కంటే ఫాలోవ ర్స్ సంఖ్యకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారంటే వీళ్లని ఏమనాలి? ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించుకున్న డిగ్రీలను సైతం లైకులు, కామెంట్స్ డామినేట్ చేస్తున్నాయి. ఈ ప్రమాద ఘంటిక మోగి చాలాకాలమైంది. సమాజమే ఇంకా గుర్తించలేదు' అంటూ బాధను వ్యక్తం చేశారు తాప్సీ.



# ఆ ముగ్గురే నాకు ప్రేరణ



చిరంజీవిని ప్రేరణగా తీసుకొని నటులైన వాళ్లు టాలీవుడ్‌లో కోకొల్లలు. ఎందరినో తన నటన, డ్యాన్సుల ద్వారా ప్రభావితం చేశారు చిరంజీవి. మరి అలాంటి మెగాస్టార్‌ని కూడా ఓ ముగ్గురు ఓ రేంజ్‌లో ప్రభావితం చేశారట. నటుడిగా చిరంజీవిపై వారి ప్రభావం ఎంతో ఉందట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారు. ముంబయ్ వేదికగా గురువారం జరిగిన 'వేవ్స్ లో పాల్గొన్న చిరంజీవి.. తన సినీ ప్రయాణంలో తనని ఇన్‌స్పైర్ చేసిన వారిని గుర్తు చేసుకున్నారు. 'చిన్నప్పట్నుంచే డ్యాన్సులు చేస్తూ ఇంట్లో వాళ్లని, ఫ్రెండ్స్‌ని అలరించేవాడ్ని. వారంతా మెచ్చుకుంటుంటే ఏదో తెలియని కిక్. ఆ కిక్కే నన్ను నటన వైపు నడిపించింది. దాంతో చెన్నై రైలెక్కాను. నేను చెన్నైలో అడుగుపెట్టిన టైమ్‌లో మహామహులు ఇండస్ట్రీని ఏలుతున్నారు. 'ఇంతమంది సూపర్‌స్టార్లు ఉన్నారు కదా.. నేను కొత్తగా ఏం చేయగలను?' అని ఆలోచిస్తూ ఉండేవాడ్ని. 1977లో నటశిక్షణ పూర్తయింది. మేకప్ లేకుండా సహజంగా నటించే విషయంలో మిథున్ చక్రవర్తి.. స్టంట్స్, ఎమోషనల్ సీన్స్ చేసే విషయంలో అమితాబ్.. డ్యాన్స్ విషయంలో కమల్‌హాసన్.. ఈ ముగ్గురూ నాకు ప్రేరణగా నిలిచారు. వారి సినిమాలు చూస్తూ, నటనను పరిశీలిస్తూ నన్ను నేను మలచుకున్నా' అని చిరంజీవి చెప్పారు. రజనీకాంత్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు ఇండస్ట్రీ ఊపిరి పీల్చుకుంది

'ఏప్రిల్ నెలలో సరైన సినిమాలు లేక తెలుగు రాష్ట్రాల్లో చాలా సింగిల్ స్క్రీన్స్ మూసివేయడం జరిగింది. ఇలాంటి తరుణంలో 'హిట్-3' మీద అందరూ అంచనాలు పెట్టుకున్నారు. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ చూసి ప్రేక్షకులు థియేటర్లకు రాబోతున్నారని హ్యాపీగా ఫీలయ్యాం. ఈ సినిమాతో తెలుగు ఇండస్ట్రీ మళ్లీ ఉపిరి పీల్చుకుంది' అన్నారు అగ్ర నిర్మాత దిల్‌రాజు. నాని కథానాయకుడిగా శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన 'హిట్-3' గురువారం విడుదలై హిట్‌టాక్ సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో దిల్‌రాజు మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. నాని మాట్లాడుతూ 'సినిమా బుకింగ్స్ అదిరిపోయాయి. అంతటా సూపర్‌హిట్ టాక్ వినిపిస్తున్నది. ప్రేక్షకులు, నేనూ ఒకటేనని ఎప్పుడూ నమ్ముతాను.





# మెగా వివాదం వేళ బన్నీ షాకింగ్ కామెంట్స్..

గత కొద్ది రోజులుగా అల్లు అర్జున్ పలు వివాదాలతో వార్తలలో నిలుస్తున్నారు. ఏపీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌కి సపోర్ట్ గా ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా వైసీపీ ఎమ్మెల్యే కోసం బన్నీ ప్రచారంలో దిగడంతో ఆయన మెగా ఫ్యామిలీకి దూరమయ్యాడనే టాక్ ఉంది. అయితే బన్నీ తాజాగా ముంబై వేదికగా నాలుగు రోజులపాటు జరుగుతున్న 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్' (వేవ్స్) లో చిరంజీవి గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రత్యేక చిట్ చాట్‌లో బన్నీ మాట్లాడుతూ.. తాను ఈ స్థాయికి చేరుకోవడం వెనక కారణం చిరంజీవి ఉన్నారని తెలిపారు. నటుడిగా నేను మారడానికి కారణం చిరంజీవి అని, ఆయన తనని ఎంతో ప్రభావితం చేశారని చెప్పుకొచ్చారు. %-%మెగా%-% వివాదం వేళ బన్నీ వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో ఆసక్తికరంగా మారాయి.

# వారణాసి సన్నివేశాల కోసం..

పిల్లలకు పరీక్షలైపోగానే ఎండాకాలం సెలవులిచ్చేస్తుంది గవర్నమెంట్. అలాగే రాజమౌళి కూడా తన టీమ్‌కి సమ్మర్ హాలీడేస్ ప్రకటించేశారు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో '%యస్‌యస్‌ఎమ్‌బీ% 29' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఈ షెడ్యూల్‌లో కొన్ని కీలక సన్నివేశాలతోపాటు ప్రియాంక, మహేశ్‌లపై ఓ పాటను కూడా రాజమౌళి చిత్రీకరించారు. ఏప్రిల్ 30తో పూర్తయిన ఈ పాట చిత్రీకరణతో ఈ షెడ్యూల్ కంప్లీటయ్యింది. జూన్ 10ని నెక్ట్స్ షెడ్యూల్ డేట్‌గా ఫిక్స్ చేశారు రాజమౌళి. ఈ 40 రోజులు మహేష్ ఫ్యామిలీ ప్రతి ఏడాది లాగే హాయిగా ఫారిన్ ట్రిప్‌కి వెళ్లిపోవచ్చు. అలాగే రాజమౌళి కూడా విహార యాత్రకు ప్లాన్ చేసుకుంటున్నారని సమాచారం. ఇదిలావుంటే.. 40 రోజుల తర్వాత మొదలయ్యే షెడ్యూల్ కోసం ఆర్ట్ డిపార్ట్‌మెంట్ వారణాసి సెట్‌ను సిద్ధం చేసే పని మొదలుపెట్టింది. ప్రస్తుతం ఈ సెట్‌కి సంబంధించిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.



## ప్రధానికి స్వాగతం

### ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున: ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి మన: పూర్వకంగా స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఎపిలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని, సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పున: ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్

### అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కానీ పద్నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దని వేముల అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భ జలాలలు పెరిగాయన్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి అందడం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిం చేలా చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటిని కొనసాగించడం లేదన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదలు, రైతులకు సంక్షేమ పథకాలు పక్కాగా అందాయని గుర్తుచేశారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ..ఇప్పుడు నోరెత్తడం లేదని విమర్శించారు. ప్రజలను అబద్దాలతో ఆగంచేసే కాంగ్రెస్, బీజేపీ కావాలా.. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించు కోవాలని సూచించారు.

## టిటిడి వినూత్న ప్రయోగం

### ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్

**తిరుమల, అక్షిత ప్రతినిధి :**

: భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టిటిడి ఓ కొత్త ఫీడ్‌బ్యాక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై భక్తులు తమ అభిప్రాయాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా తెలియజేయవచ్చు. తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే వాట్సాప్‌లో టిటిడి అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. ఇక్కడ భక్తులు తమ పేరు, విభాగం (అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైన వాటిని ఎంచుకోవాలి. అనంతరం, అభిప్రాయం తెలిపేందుకు టెక్స్ట్ లేదా వీడియో ఫార్మాట్ ను ఎంచుకోవచ్చు. సేవా ప్రమాణాన్ని ఉత్తమం, సగటు-మరింత మెరుగుదల అవసరం, లేదా బాగాలేదుగా రేట్ చేయాల్సి ఉంటుంది. భక్తులు తమ అభిప్రాయాన్ని గరిష్టంగా 600 అక్షరాల పరిమితిలో టైప్ చేయవచ్చు లేదా వీడియోగా అప్‌లోడ్ చేయవచ్చు. అభిప్రాయం సమర్పించిన వెంటనే, మీ అభిప్రాయం విజయవంతం గా నమోదు చేయబడింది. మీ విలువైన ఫీడ్‌బ్యాక్‌కు ధన్యవాదాలు అనే ధృవీకరణ సందేశం వస్తుంది. భక్తుల నుండి అందిన అభిప్రాయాలను టిటిడి యాజమాన్యం పరిగణనలోకి తీసుకుని సేవల ప్రమాణాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది.




## బహిరంగ పత్రిక ప్రకటన

సంకటి మొగులమ్మ భర్త స్వామి వయస్సు 50 ఇంటి నంబర్ 2-38/ S /21 స్టాలిన్ నగర్, మియాపూర్ శేరిలింగంపల్లి, హైదరాబాద్ కి చెందిన నేను నా ఇంటిని నా భర్త ఐన సంకటి స్వామి వయస్సు 51 తండ్రి కిష్టయ్యకి ఇంటి నంబర్ 2-38/ S /21 స్టాలిన్ నగర్, మియాపూర్ లో గల 68 గజాల విస్తీర్ణం గల ఇంటిని 19- 3- 2025 న గిఫ్ట్ డీడ్ చేసి ఇవ్వడం జరిగింది. దీనిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో మాకు తెలుపగలరని బహిరంగ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము.

ఇట్లు

**సంకటి మొగులమ్మ**

ఇంటి నంబర్ 2-38/S/21 స్టాలిన్ నగర్, మియాపూర్,

శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా సెల్ : 9505186690


# పాలమూరుకు ద్రోహం చేస్తున్న రేవంత్





## పాలమూరు- రంగారెడ్డిపై అడుగు ముందు పడదే

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఒక్క అడుగు ముందుకు వేయకపోవడం మాతృద్రోహం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఏడాదిన్నర కాలంగా తట్టె-డు మన్ను కూడా ఎత్తని ప్రభుత్వం ప్రాజెక్టుపై ప్రాధాన్యం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాకేజీ 3లో కేవలం 8 కిలోమీటర్ల కాలువ మాత్రమే మిగిలి ఉండగా, దానికి సంబంధించిన కాంట్రాక్ట్‌ను ఆంధప్రదేశ్‌కు చెందిన టీ-డీపీ నేతకు అప్పగించడం అనుమానాస్పదమని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఆ కాంట్రాక్టును ప్రారంభించకపోవడానికి అక్కడి రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందేమో అనిపిస్తోందని అన్నారు. ప్రాజెక్టు కోసం 27,000 ఎకరాల భూసేకరణ జరగగా, కేవలం 100 ఎకరాలు మాత్రమే మిగిలివున్నాయని తెలిపారు. ప్రజలకు పాలమూరు ప్రయోజనాలు త్వరగా అందకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పనులను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించేందుకు నిపుణుల కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. డిండి పనులను హడావిడిగా ప్రారంభించడం అనవసరం. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టును నీటి పారుదల శాఖ మంత్రి ఎందుకు సమీక్షించడం లేదని నిలదీశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టాల్సిన సమయంలో, జూరాల నుంచి కొడంగల్ ఎత్తిపోతల చేపట్టడం అనేది కక్షసాధింపు చర్య అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం జూరాలలో నీరు వదులుకోవడం వల్ల ప్రాజెక్టు డిజైన్ ప్రమాదంలో పడుతుందని, అల్మట్టిలో నీళ్లు నిలుపుకునే అవకాశం తక్కువ అని అన్నారు. ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.32 వేల కోట్ల వ్యయం జరిగిందని, 90 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా అంగీకరించారని గుర్తు చేశారు. జరిగిన పనులకు అభినందనలు చెప్పే ముందు, మిగిలిన వాటిని పూర్తిచేసి ప్రజలకు ఫలితాలు అందించాలంటూ డిమాండ్ చేశారు. సాగునీళ్లు ఇవ్వడం లేదు, పంటలు కొనడం లేదు. రైతులకు బోనస్ ఇవ్వలేదు. రుణమాఫీ సగం కూడా కాలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రూ.లక్షా 70 వేల కోట్ల అప్పులు చేసిన ఈ ప్రభుత్వం ఇప్పుడు అప్పుల గురించి మాట్లాడడం ఆక్షేపణీయమైనదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మూసీ ప్రాజెక్టు, హైడ్రా వంటి మంచి అవకాశాలను ధ్వంసం చేశారు. అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు అని ఆయన విమర్శలు గుప్పించారు.

## రామానాయుడు స్టూడియోస్‌కు చుక్కెదురు

### ప్రభుత్వ నిర్ణయంపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

సుప్రీం కోర్టులో సురేష్ ప్రొడక్షన్స్‌కి చుక్కెదురైంది. రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంలో సురేష్ ప్రొడక్షన్స్‌కు ఊరట దక్కలేదు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. విశాఖలో ఫిల్మ్ సిటీ కోసం కేటాయించిన భూములను ఇతర అవసరాలకు కూడా వాడుకోవచ్చని అప్పట్లో జగన్ ప్రభుత్వం సురేష్ ప్రొడక్షన్స్‌కు అనుమతి ఇచ్చింది. రామానాయడు స్టూడియో కోసం కేటాయించిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుందని, అందుకే సురేష్ ప్రొడక్షన్స్‌కు కేటాయించిన భూములను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ షోకాజ్ నోటీసు ఇచ్చింది. ప్రభుత్వ షోకాజ్ నోటీసును సుప్రీంకోర్టులో సురేష్ ప్రొడక్షన్స్ సవాల్ చేసింది. విచారణ జరిపిన జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా ధర్మాసనం జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. మధ్యంతర ఉపశమనం అడుగుతున్నారని, అది కుదరదని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది.

## కేంద్రానికి తెలంగాణ మోడల్

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**


ఢిల్లీలో అత్యవసరంగా సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనను అభినందించింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వం చేసిన కులగణన గురించి సమావేశంలో ప్రజెంటేషన్ ఇవ్వగా సీడబ్ల్యూసీ హర్షం వ్యక్తం చేసింది . తెలంగాణ ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా పూర్తి వివరాలతో కులగణనను నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ మోడల్‌ని ఫాలో కావాలని సూచించింది. పౌర సమాజం సామాజిక కార్యకర్తలు వివిధ సామాజిక వర్గాల లీడర్లను ప్రక్రియలో భాగస్వాములు చేశారని, అధికారులతో అంతర్గత కసరత్తు కాకుండా బహిరంగంగా ప్రజల నుంచి వివరాలు సేకరించారని సీడబ్ల్యూసీ వివరించింది. తెలంగాణ ప్రభుత్వం అనుసరించిన పద్ధతిని కేంద్రం ఫాలో అవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గట్టిగా కోరుతోంది.ఈ నేపథ్యంలోనే పెహల్గాం ఉగ్రదాడి మృతులకు సీడబ్ల్యూసీ సంతాపం తెలిపింది. బాధిత కుటుంబాల బాధ.. మొత్తం దేశం బాధ అని పేర్కొంది. ఉగ్రదాడికి దేశం మొత్తం జవాబుదారీతనం అని, న్యాయం కోసం ఎదురు చూస్తోందని తెలిపింది. ఇది రాజకీయాలకు సమయం కాదని, పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పడానికి ఉగ్రవాదాన్ని నిర్ణయాత్మకంగా అరికట్టడానికి ఒక దేశంగా మన సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించాల్సిన సమయం అని వ్యాఖ్యానించింది.ఉగ్ర దాడికి సూత్రధారులు, నేరస్థులు పూర్తి పరిణామాలను ఎదుర్కోవాలని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌ను ఒంటరిగా చేసి శిక్షించడానికి భారత ప్రభుత్వం దృఢంగా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతోంది.

## దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

### నేటినుంచి 21వరకు దరఖాస్తులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ పక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల పక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 3 మే 2025 పేజీలు : 8


## ఈ నెల 4న సాంస్కృతిక ప్రదర్శన



వార్త 8లో

# ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ను సన్మానించిన ఐఎన్ టియుసి నాయకులు

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామ పంచాయితీ పరిధిలోని చింతలగూడెం సమీపంలోని విశాఖ కంపెనీ వద్ద ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో శాసనమండలి సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్ టియుసి మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు సామ పెద్ద వెంకన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు శాలువా కప్పి సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఐ ఎన్ టియుసి నాయకులు షేక్ అజ్మత్, వేముల రమేష్, మంగ ఆంజనేయులు, రమావత్ సైదానాయక్,తదితరులు పాల్గొన్నారు.





## ఆరెగూడెంలో ఘనంగా మేడే వేడుకలు

వార్త 8లో



## దేశవ్యాప్తంగా కుల గణనకు కేంద్రం ఓకే చెప్పటం కాంగ్రెస్ పార్టీ విజయం

వార్త 8లో

## ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తోనే పథకాలు



**మిర్యాలగూడ మే 2 అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందాలనే రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనురైతు నేస్తం లో వ్యవసాయ అధికారులు కోరారు. శుక్రవారం కమిషనర్ అండ్ డైరెక్టర్... మిగతా 2లో

# కేసిఆర్ పేరు తొలగించడంపై భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

### ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



వార్త 2లో



## విద్యాశాఖకు వన్నెతెచ్చిన మధు

వార్త 8లో

# కేసిఆర్ పేరు తొలగించడంపై భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

## ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు





**మిర్యాలగూడ మే 2 అక్షిత ప్రతినిధి :**

కెసిఆర్ కళాభారతి పేరులో కెసిఆర్ పేరును తొలగించడం పట్ల భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు. మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రం టౌన్ నడిబొడ్డున రూ.10 కోట్లతో బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కళాభారతి ని నిర్మించారనీ కేసిఆర్ కళాభారతిని మిర్యాలగూడ నియోజకవర్గ కవులు, కళాకారులు, రచయితలు, సాంస్కృతిక ప్రియూలకు అంకితం చేస్తూ.. వారి కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సెంట్రల్ ఏసి తో నిర్మించి ఇచ్చామని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. కెసిఆర్ కళాభారతి పేరులో కేసీఆర్ పేరును స్థానిక పాలకుల సూచనతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తొలగించడంతో బిఆర్ఎస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో భగ్గుమన్నారు. అదే కెసిఆర్ కళాభారతి ముందు బైఠాయించి భారీ నిరసన తెలిపారు. ఈ సందర్బంగా భాస్కర్ రావు మాట్లాడుతూ 2006లో శంకుస్థాపన చేసిన కేసీఆర్ కళాభారతిని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే వరకు కనీసం 30 శాతం పనులు చేపట్టకుండా నిర్మించి అరకొర పనులు కూడా శిధిలావస్థకు వస్తే నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి దీనిపై ధృష్టి పెట్టి పలుమార్లు కెసిఆర్ ని, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ని కలిసి ఈ ప్రాంత కళాకారుల పరిస్థితిని వివరించి పూర్తిగా నిర్మాణం చేపట్టి 2023 అక్టోబర్ 2న అప్పటి మంత్రి కేటీఆర్, అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డిచే ప్రారంబించారు. ప్రభుత్వం మారిన అనంతరం ప్రస్తుత పాలకులు చేయవలసిన అభివృద్ధి పనులపై ధృష్టి పెట్టకుండా కూల్చుడు, పేర్లు మార్పుపై ఆలోచిస్తున్నారన్నారు. నేను పదేళ్ళు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏనాడైన ఎటువంటి చర్యలకు పాల్పడలేదని, ప్రజలకు ఏం కావాలో అది చేసే వారే నాయకులు తప్ప ఇబ్బంది పెట్టె వారు కాదని తెలుసుకోవాలని సూచించారు. దాదాపు 973 కోట్ల రూపాయలు నా హయాంలో మంజూరు చేసి టెండర్లు పిలిచి ఉన్నవి, వాటిని పూర్తి చేస్తే చాలని, ఇంకా మిర్యాలగూడకు ఏం వద్దని హితవు పలికారు. వాటిని సంపూర్ణంగా వాడుకోకుండా అన్నీ నిధులు రద్దు చేసుకుంటూ పోతే పక్క నియోజకవర్గం వారు తీసుకెళ్తుంటే చూస్తూ ఉండడం తప్ప వీళ్ళు ఏమి చేయలేక పోతున్నారని ప్రస్తుత పాలకులను ఉద్దేశించి చెప్పారు. ఆనాడు కెసిఆర్ యాదాద్రి థర్మల్ ప్లాంటు లో 573 మందికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారని, అదే కాకుండా ఒక వెయ్యి మందికి అవుట్ సోర్సింగ్ రూపంలోనో ,మరేతర మార్గం ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని, కానీ పాలకులు హడావుడిగా 116 మందికి ఉద్యోగాలు ఇప్పించి మిగతా వారిని వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అంశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, డిఎస్పీ కార్యాలయాలలో వినతిపత్రాలు సమర్పించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మరలా యధావిధిగా పేరు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి,యడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎండి. మోహిస్సాన్ అలీ, డి.చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, డి.బాలాజీనాయక్, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్,ఎండి.మాక్ధూమ్ పాషా, అంగోతు హాతీరాం నాయక్, ఎండి.ఇలియాస్ ఖాన్, చిర్ర మల్లయ్య యాదవ్, రాములు గౌడ్, మహిళా నాయకులు కుర్ర చైతన్య, పెండ్యాల పద్మ, షెహనాజ్ బేగం, కొదటి రమా, ధనమ్మ, ఉమా,ఎండి. షోయబ్, ఒగ్గు జానయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిటిడి వినూత్న ప్రయోగం

## ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్

**తిరుమల, అక్షిత ప్రతినిధి :**

: భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టిటిడి ఓ కొత్త ఫీడ్‌బ్యాక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై భక్తులు తమ అభిప్రాయాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా తెలియజేయవచ్చు. తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే వాట్సాప్‌లో టిటిడి అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. ఇక్కడ భక్తులు తమ పేరు, విభాగం (అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైన వాటిని ఎంచుకోవాలి. అనంతరం, అభిప్రాయం తెలిపేందుకు టెక్స్ట్ లేదా వీడియో ఫార్మాట్ ను ఎంచుకోవచ్చు. సేవా ప్రమాణాన్ని ఉత్తమం, సగటు–మరింత మెరుగుదల అవసరం, లేదా బాగాలేదుగా రేట్ చేయాల్సి ఉంటుంది. భక్తులు తమ అభిప్రాయాన్ని గరిష్టంగా 600 అక్షరాల పరిమితిలో టైప్ చేయవచ్చు లేదా వీడియోగా అప్‌లోడ్ చేయవచ్చు. అభిప్రాయం సమర్పించిన వెంటనే, మీ అభిప్రాయం విజయవంతం గా నమోదు చేయబడింది. మీ విలువైన ఫీడ్‌బ్యాక్‌కు ధన్యవాదాలు అనే ధృవీకరణ సందేశం వస్తుంది. భక్తుల నుండి అందిన అభిప్రాయాలను టిటిడి యాజమాన్యం పరిగణనలోకి తీసుకుని సేవల ప్రమాణాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తోనే పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్ అగ్రికల్చర్ చే నిర్వహించబడిన రైతునేస్తం కార్యక్రమంలో ఫార్మర్ రిజిస్ట్రీ, రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలులో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందదలిచిన ప్రతి రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్బుక్, ఆధార్ కార్డుకి అనుసంధానమైన ఫోన్ తెచ్చుకుని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తిగా ఉచితంగా చేయబడును. దేశంలో వ్యవసాయభూమి ఉన్న ప్రతి రైతుకు ప్రత్యేక యూనిక్ ఐడి నెంబర్ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు ఐడి నెంబర్ ఇవ్వడం కోసం కార్యక్రమం చేపడుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకున్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలు ఉదాహరణకు పీఎం కిసాన్ యోజన (పిఎంకేవై) అందుతుంది లేనిపక్షంలో అది నిలిపివేత జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని వ్యవసాయ పథకాలకు అర్హులుగా ఉంటారు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమానికి రైతు వేదిక మిర్యాలగూడ నుండి దృశ్యమాధ్యమంలో మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు మిర్యాలగూడ ఇంచార్జ్ ధీరావత్ సైదానాయక్, డివిజన్ స్థాయి మండల వ్యవసాయ అధికారులు శివరాం, రుసేంద్రమని, సరిత, కిషోర్ నాయక్ వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్

## అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కానీ పద్నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దని వేముల అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భ జలాలలు పెరిగాయన్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి అందడం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిం చేలా చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటిని కొనసాగించడం లేదన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదలు, రైతులకు సంక్షేమ పథకాలు పక్కాగా అందాయని గుర్తుచేశారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ..ఇప్పుడు నోరెత్తడం లేదని విమర్శించారు.

# మౌలిక వసతుల కొరత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల వేదన..





## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం పై ఎమ్మెల్యే వివేకానంద్ ఆగ్రహం..

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులు. చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సమావేశమైన దుండిగల్, డి. పోచంపల్లి, బాచుపల్లి, నిజాంపేట్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను కలిశారు. ఇళ్ళ సముదాయాలలో తాగునీరు, భూగర్భ డ్రైనేజీ వంటి ప్రాథమిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయనకు వివరించారు. వేసవికాలంలో నీటి సమస్య మరింత తీవ్రరూపం దాల్చిందని, మంచినీటి కొరత వల్ల నివాసితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యా సంవత్సరం నడుమ ఉండటంతో నూతన గృహాలలోకి ప్రవేశం చేస్తున్నవారు సంఖ్యా పరంగా పెరుగుతున్నా, ప్రభుత్వం మాత్రం ఖాళీగా ఉన్న ఇళ్లపై నోటీసులు జారీ చేస్తూ మౌలిక వసతులు కల్పించకుండానే లబ్ధిదారులను వేధిస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో స్పందించిన ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, "బీఆర్ఎస్ హయాంలో పేదల ఆత్మగౌరవాన్ని కాపాడే లక్ష్యంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రస్తుతం మౌలిక వసతుల కొరత దారుణంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశంలో పూర్తిగా విఫలమైంది" అని విమర్శించారు. సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో తక్షణం ఫోన్‌లో మాట్లాడిన ఆయన, తాగునీరు, డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నేతలు కస్తూరి బాల్ రాజ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన రాహుల్ గాంధీ ఆలోచన

## యుం డి . అంజాద్ అలీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి దిక్సూచి గా నిలిచిందని, ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర లో కులగణన పై ప్రకటన చేసిన తరువాతనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులగణన పై నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట లోని కాంగ్రెస్ పార్టీజిల్లాకార్యాలయం నందు కులగణన పై కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి అనుకూలంగా కేంద్రంస్పందించినసంద ర్భంగాఎఐసిసిఅధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఎఐసిసి నాయకులు , పార్లమెంటు లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోపాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర లో దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని హామి ఇచ్చారని, ఆ హామి మేరకు తెలంగాణ రాష్ట్రములో బిసి కులగణన చేసి 42% రిజర్వేషన్ లపై అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు కరీముల్లా బేగ్, మాజీ కౌన్సిల్లర్లు పోలగాని బాలు గౌడ్, రాపర్తి శ్రీనివాస్, గండూరి రమేష్, చిరివేళ్ళ శబరి, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు,కాంగ్రెస్,నాయకులు చందా దాసు, బైరు శ్రీనివాస్, సాజిద్, పందిరి మల్లేశ్ , ఊట్కూరి దివ్య , గద్దల శిరీష, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది ఎర్రజండానే

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం..సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి

**డిండి/అక్షిత ప్రతినిధి :**

పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఐ అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.గురువారం రాత్రి డిండి మండలంలోని జాల్ తండాకు చెందిన సిపిఐ సినియర్ కార్యకర్త కామ్రేడ్ రామావత్ బీక్య నాయక్ స్మారక స్తూపావిష్కరణకు ముఖ్య అతిదులుగా హాజరైన పల్లా వెంకట్ రెడ్డి,నెల్లికంటి సత్యం మేడే సందర్భంగా సిపిఐ జండాను ఎగరవేశారు.అనంతరం బీక్య నాయక్ స్మారక స్తూపాన్ని ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ ఎప్పుడు పేదల పక్షమేనని ప్రజలు బుర్జువా రాజకీయ పార్టీల మాయల్లో పడి కమ్యూనిస్ట్ పార్టీని ప్రజలు విడోద్దని అన్నారు.పదవులకు, ప్రలోబాలకు ఆశ పడకుండా ఉండేది కేవలం కమ్యూనిస్టులేనని అన్నారు. గ్రామాల్లో ప్రజలు కమ్యూనిస్టు పార్టీని ఆదరించాలని,యువత మహిళలు,రైతులు కమ్యూనిస్ట్ పార్టీలో చేరాలని కోరారు. సమాజంలో కమ్యూనిస్టులకున్న గౌరవం ఎవరికీ ఉండదని ప్రజలు అలోచించి సందర్భం ఏదైనా కమ్యూనిస్టు పార్టీని అందరించాలని సూచించారు. సిపిఐ సినియర్ కార్యకర్త అమరజీవి కామ్రేడ్ రామావత్ బీక్య నాయక్ కమ్యూనిస్ట్ పార్టీలో చేరిన నాటినుండి చనిపోయిననాటి వరకు ఎర్ర జండాను విడవ కుండా కమ్యూనిస్టు పోరాటాల్లో చురుకుగా పాల్గొనే వాడని ఏనాడూ తనకోసం పదవులను ఆశించలేదని అన్నారు.అనంతరం బీక్య నాయక్ కుటుంబ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి,నెల్లికంటి సత్యంను శాలువా, పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్,ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పల్లె నర్సింహ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనొద్దీన్, వల్లమల్ల ఆంజనేయులు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి,దేపా సుదర్శన్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, మండల కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ,కేశవులు, ఎలిమినేటి హుస్సేన్,నూనె వెంకటేశ్వర్లు,వెంగలయ్య,ఏనమల్ల నవీన్,శాఖ కార్యదర్శులు వంకేశ్వరం చక్రి,శ్రీనివాస్ రెడ్డి, శ్రీను,రాములు,హన్మంత్, పాల్గొన్నారు.



# 8 మంది డాక్టర్లపై చర్యలు

## సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్




**మిర్యాలగూడ, మే 2 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధుల్లో నిర్లక్ష్య, అనుమతి లేకుండా విధులకు 8 మంది డాక్టర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం పంపిన లేఖలో జిల్లా కలెక్టర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ నివేదించారు. తనకు ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది లేరని రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గురువారం ఒకరి నుండి ఫోన్ రాగా వెంటనే ఆసుపత్రికి చేరుకుని హాజరు రిజిస్టర్ పరిశీలించగా 43 డాక్టర్లలో 8 మంది సూపరింటెండెంట్ నుండి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు హాజరు కాలేదని లేఖలో పేర్కొన్నారు. 8 మంది వైద్యుల్లో జనరల్ పిజిషియన్లు భానుప్రసాద్, ప్రసూన, పల్మోనాలజిస్ట్ రోహిత్, అనస్థీషియా సంతోష్ కుమార్, గైనకాలజిస్ట్ స్పందన, సైకియాట్రిస్టులు విజయ్ కుమార్, విరజ, ఆప్థామలజిస్ట్ ప్రజ్ఞారెడ్డిలున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో పర్యవేక్షణ లోపం వల్ల వైద్యులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. దీంతో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు డాక్టర్ల గంటల తరబడి వేచి చూడాల్సి వస్తున్నదని ఆయన లేఖలో తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ లో వందలాది మంది రెఫరల్ ఆసుపత్రి అని రోగులు వచ్చి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

# పదిలో హరిదీప్ టాపర్





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఇటీవలే వెలువడిన పదవ తరగతి ఫలితాలలో నార్కట్ పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన హరిదీప్ అనే విద్యార్థి 600 మార్కులకు గాను 540 మార్కులు సాధించి నార్కట్ పల్లి మండలంలోనే టాపర్ గా నిలిచాడు. విద్యార్థి హరిదీప్ మాట్లాడుతూ తన పాఠశాల ఉపాధ్యాయుల భోధనాశైలి, కృషి వల్లనే తను ఈ మార్కులు సాధించగలిగానని అన్నారు. భవిష్యత్ లో సివిల్స్ సాధించి కలెక్టర్ కావడమే తన లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హిందుజా, సీనియర్ ఉపాధ్యాయులు వోలి సమీర్ కుమార్ లు మాట్లాడుతూ నిరంతరం పాఠశాల ఉపాద్యాలందరం సమిష్టిగా ప్రతిఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రణాళికా ప్రకారం బోధన చేశామని దాని ఫలితమే నేడు హరిదీప్ నార్కట్ పల్లి మండలం టాపర్ గా నిలిచారన్నారు. అదేవిధంగా పాఠశాలలో 23 మంది అభ్యర్థులు పరీక్ష హాజరు కాగా 20 మంది విద్యార్థులు మంచి మార్కులతో పాస్ కావడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హిమజ విద్యార్థులను అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 30 రేషన్ దుకాణాలకు 319 దరఖాస్తుదారులు

## 18న వ్రాత పరీక్షలు సబ్ కలెక్టర్ అమిత్

**మిర్యాలగూడ, మే 2 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 30 ప్రభుత్వ చౌక ధర దుకాణాలకు డీలర్లను ఎంపిక చేసేందుకు ఈ నెల 18 ఆదివారం ఉదయం 11 గంటల నుండి 1: 30గంటల వరకు స్థానిక ప్రభుత్వ కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించనున్నామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 దుకాణాలకు సుమారు 319 మంది దరఖాస్తు చేసుకున్నారని, జిఓ20, తేదీ 6- 9-2018 ప్రకారం నియామక ప్రక్రియ చేపట్టినట్టు తెలిపారు. పరీక్ష కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఉదయం పదిన్నర గంటలకు పరీక్ష కేంద్రంలో ఉండాలని, నిర్ణీత సమయంలో రాని వారిని అనుమతించబోమని ఆయన తెలిపారు. వ్రాత పరీక్షకు 80 మార్కులు, మౌఖిక పరీక్షకు మార్కులుంటాయని ఆయన తెలిపారు. వ్రాత పరీక్షలో 80 మార్కులకు ప్రశ్నకు మల్టిపుల్ చాయిస్ లో ఉంటుందని ప్రతి ప్రశ్నకు ఎ, బి, సి, డి జవాబులుంటాయని ఏదో ఒకటి టిక్ చేయాలని, నెగెటివ్ మార్కు లేదని తెలిపారు. తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూలో పరీక్ష రాసే అవకాశం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ, దుకాణ రికార్డు నిర్వహణ, పౌరసరఫరాల వ్యవస్థ, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, బేసిక్ మ్యాథ్స్ పై 80 మార్కుల ప్రశ్నలుంటాయనీ తెలిపారు. ప్రతి అభ్యర్థికి హాల్ టికెట్ నెంబర్ కేటాయించబడుతుందని, ఈ నెల 5 నుండి 15 వరకు సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో హాల్ టికెట్ పొందాలని కోరారు. అభ్యర్థి హాల్ టికెట్ తో పాటు గుర్తింపు కోసం ఆధార్, ఓటరు ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులలో ఏదో ఒకటి తీసుకు రావాలని కోరారు. అదేవిధంగా ప్రజాప్రతినిధుల, అధికారుల సిఫార్సు చేయిస్తే అనర్హులుగా ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

# ఘనంగా భగవద్ రామానుజాచార్యుల జయంతి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

శ్రీ రామానుజ జయంతి సందర్భంగా చేర్యాల పట్టణం లోని శ్రీ వేణు గోపాలస్వామి దేవాలయం లో ఆగమ శాస్త్ర శ్రీ వైష్ణవ సంప్రదాయం లో ప్రధాన అర్చకులు శేషాచార్యులు, రాజు స్వామీ చేతుల మీదుగా ఘనంగా రామానుజ స్వామీ కి ఉదయం అభిషేకం పారాయణలు, అర్చనలు చేసి తదుపరి స్వామీ జన్మ నక్షత్ర తనియ విన్నపం హారతి ఇచ్చారు. ఇదే రోజు ఆది శంకరుల జన్మదినోత్సవం కూడా కావడం నిజంగా సంప్రదాయాలు, వేరు వేరు అంటూ మాదే గొప్ప అనే భావన తో ఎవరూ జీవించ వద్దని 1000 ఏండ్ల క్రితమే కారణ జన్మ లు అయినా జగదాచార్యులు పుట్టుక తోనే ఆ సంకేతం సందేశం ఇచ్చారని, కానీ సమాజంలో నేనే అంతా అనే భావనతో ఉన్నారని అది పోవాలని రాజు స్వామీ ప్రవచించారు. ఈ కార్యక్రమంలో రామూర్తి, రాంప్రకష్, వాసు, అల్లాడి ఆండాళ్, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి తోటలను పరిశీలించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పామ్ వంటి లాభాసాటి పంటను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని గత రెండు మూడు రోజులుగా కురిసిన రాళ్ల వాన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదికలు పంపారని మంత్రి తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ ఏప్రిల్ మే నెలలో వచ్చే రాళ్ళ వానలకు పంట నష్టపోకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. బొప్పాయి మిర్చి మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నాయని ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవడం లేదని రైతు నష్టపోకుండా ఉండాలంటే పంట కాలం పంటలు మార్చుకోవాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోవడం లేదని రైతులందరూ ఆలోచన చేసి లాభసాటి పంటలు సాగు చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజ్మాల్ ఖాన్ పాల్గొన్నారు.

# ప్రధాని మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం..

## కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జనగణ తో పాటు కుల గణనకు క్యాబినెట్ కీలక నిర్ణయంతో..

## దుండిగల్ మున్సిపాలిటీలో ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.బిజెపి శ్రేణులు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**





దుండిగల్ మున్సిపాలిటీ పరది గండి మైసమ్మ చౌరస్తాలో బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన కేంద్రం లోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం జణగనన తోపాటు కుల గణనకు కాబినెట్ కీలక నిర్ణయం తీసుకున్న సందర్బంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు.ఈకార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ ,రాష్ట్ర ఓబీసీ గీత సెల్ కన్వినర్ వెంకటేష్ గౌడ్ రాష్ట్ర ఎస్టీమోర్చా ఉపాధ్యక్షులు డి శ్యామ్ రావ్,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి,బీజేపీ జిల్లా మెంబెర్ ఏ మల్లేష్ యాదవ్, ఓబీసీ మోర్చా నాయకులు ఏ శ్రీశైలంయాదవ్ ఎంబరి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ బీజేపీ నరేంద్ర మోడీగారి ప్రభుత్వం కేంద్ర కీబినెట్ జనగనన లో భాగంగా కుల గణన కూడా చేయడం బీసీ వర్గాలకు ఎంతో ఉపయోగకరం గత కాంగ్రెస్ ప్రభుత్వం 60 సంవత్సరాలు అధికారంలో ఉండి కులాలను మతాలను విభజించి పాలించడం తప్ప ఒరిగిందేం లేదు తెలంగాణ లో సంవత్సరం క్రితం నిర్వహించాల్సిన సర్పంచ్ ఎన్నికలు కులగనన చేస్తున్నామని చెప్పి తూ తూ మంత్ర%శీ%గా కులగనన చేసి లెక్కలలో బీసీలను 10% తగ్గించి బీసీలకు అన్యాయం చేశారు,అసలు తెలంగాణలో క్రిస్టియన్లు లెక్కలో చూపించ కుండా అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ.

ఇప్పటికైనా తెలంగాణతో పాటు యావత్ భారతదేశంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగేది కేవలం బీజేపీ తోనే సాధ్యం అని కొనియాడారు.

**బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి..**

మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం వచ్చినంకనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది మోడీ సారథ్యంలో బీజేపీ 2.%ా% లో 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్స్ కల్పించి పేద ఓసీ వర్గాలను ఆడుకున్నాడు 2023 ఎన్నికల్లో తెలంగాణ బీజేపీ ప్రభుత్వం వస్తే బీసీసీఎం చేస్తామని ప్రకటించడం జరిగింది ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చి సుప్రీం కోర్ట్ ద్వారా వెంటనే ఆ ప్రక్రియ కు శ్రీకారం చుట్టడం ఈరోజు కులగనన ప్రకటన వల్ల బీసీ వర్గాల్లో కోటి ఆశలు చిగురింప చేశారు ఈ ఆనందం తో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ తరపున మోడీ కి ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసారుఈ కార్యక్రమం లోసీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ నాయక్,డి సీతారాంరెడ్డి, భానుగౌడ్, రాజ్ కుమార్,అందె అశోక్,వై శ్రీనివాస్ రెడ్డి యువనాయకులు యశ్వంత్,కొమ్ము ప్రశాంత్,మహిళా నాయకురాలు ఎన్ రోజా తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి డిండి మండల అధ్యక్షునిగా సింకర్ సైదా నియామకం

## జిల్లా కౌన్సిల్ సభ్యులుగా వావిళ్ళ అంజి నియామకం





**డిండి/అక్షిత ప్రతినిధి :**

బిజెపి పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మండలాలలో నూతన మండల అధ్యక్షులుగా జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా డిండి మండల అధ్యక్షునిగా సింకారు సైదా,జిల్లా కౌన్సిల్ సభ్యునిగా వావిళ్ళ అంజి యాదవ్ ను ప్రకటించి వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే వ్యక్తులకు భారతీయ జనతా పార్టీలో పెద్ద పీటవేస్తారనేదానికి ఈ ప్రకటననే నిదర్శనమని వారన్నారు సుమారు 20 సంవత్సరాలుగా పార్టీలో ఎన్నో బాధ్యతలు నిర్వహించి పార్టీయే పరమావధిగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన మాకు పార్టీ గుర్తించి ఈ పదవులు ఇవ్వడం మాపై ఇంకా బాధ్యత పెరిగిందని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చడంలో పూర్తిగా భాగస్వామ్యం అవుతూ అందరిని కలుపుకుపోయి డిండి మండలంలో భారతీయ జనతా పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తయారు చేస్తామని పేర్కొన్నారు.ఈ ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మనోహర్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లాలూ నాయక్ కి జిల్లా సంస్థాగత ఇంచార్జ్ కట్టా సుధాకర్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డికి నియోజకవర్గ కన్వీనర్ ఏ.టీ కృష్ణకి నక్క వెంకటేష్ యాదవ్ కి జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డికి చిన్నమోను రాములుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కొమురవెల్లి లో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

భారతీయ జనతా పార్టీ కొమురవెల్లి మండల కేంద్రం లో భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా జన గణనతోపాటు బీసీ కులగణన గురించి సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకున్నం దున ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ బూత్ అధ్యక్షులు స్వాములపల్లి బిక్షపతి,బిజెపి సీనియర్ నాయకులు కుడి కుడి మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల్ దేవి మధు, మండల ఉపాధ్యక్షులు మద్దికుంట కరుణాకర్,యువ మోర్చా మండల అధ్యక్షుడు సానాది కరుణాకర్,బిజెపి నాయకులు పబ్బోజు రాజు, చారి, పిన్నింటి ముకుందా రెడ్డి, ఎక్కల దేవి శ్రీనివాస్,తలారి నాగరాజు, ఆకుల పాండు, తిగుళ్ల మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి ఆత్మహత్య

## అప్పులు తీర్చే స్తోమత లేక బలవన్మరణం

**విశాఖపట్టణం, అక్షిత ప్రతినిధి:**

బెట్టింగ్ యాప్‌లు ప్రాణాలు తీస్తూనే ఉన్నాయి.. బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పెట్టి సంపాదిస్తామన్న ఆశతో వాటి మోజులో పడి.. ఉన్న డబ్బునంతా పోగొట్టు-కోవడమే కాదు.. అప్పులు చేసి మరి బెట్టింగ్‌లు పెట్టి.. చివరకు లక్షల్లో అప్పులు కావడం.. తీర్చే స్తోమత కూడా లేకుపోవడంతో.. ప్రాణాలు తీసుకుంటున్నారు ఎంతో మంది యువకులు.. తాజాగా, బెట్టింగ్ యాప్ లకు విశాఖపట్నంలో మరో యువకుడు బలి అయ్యాడు..ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. స్థానికంగా లాడ్జిలో పనిచేస్తున్న పవన్ అనే యువకుడు.. బెట్టింగ్ కి బానిసగా మారిపోయాడు.. బెట్టింగ్‌తో డబ్బులు సంపాదించవచ్చు అనే ఆశతో.. ఉన్న డబ్బులు పెట్టడమే కాదు.. తన దగ్గర సొమ్ము అంతా అయిపోయిన తర్వాత.. అనేక చోట్ల అప్పులు చేసి మరీ బెట్టింగ్ వేశాడు.. అప్పులు ఇచ్చినవారి నుంచి ఒత్తిళ్లు ఓవైపు.. బెట్టింగ్‌లో డబ్బులు అన్నీ పోవడం మరోవైపు.. తీవ్రమనస్తాపానికి గురైన పవన్.. చివరకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు.. కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.. అయితే, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టు-కుని అప్పులు పాలైన యువకుడు.. మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టు-గా పోలీసులు చెబుతున్నారు.

# ఆర్మూర్ వాసికి అరుదైన గౌరవం

**ఆర్మూర్ అక్షిత ప్రతినిధి:**



హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా బండి గణేష్... తెలంగాణ హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా బండి గణేష్ నియమితుల య్యారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ హైకోర్టు ఆదాయ పన్ను శాఖకు స్టాండింగ్ కౌన్సిల్ గా ఆర్మూర్ కు చెందిన హై కోర్ట్ అడ్వకేట్ బండి గణేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మూడు సంవత్సరాల పాటు ఆయన స్టాండింగ్ కౌన్సిల్ గా కొనసాగనున్నారు. అదేవిధంగా బండి గణేష్ అన్నయ్య బండి గంగాధర్, ఐపీఎస్ తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో డిఐజి స్థాయి జాయింట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని భీంగల్ మండలం పల్లికొండ గ్రామానికి చెందిన బండి గంగారం దంపతుల కుమారులు. ప్రస్తుతం ఆర్మూర్ పట్టణంలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. బండి గణేష్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని ఉన్నతమైన పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

# సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక

## -20 ఎకరాలలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి
## -ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్, టేబుల్ టెన్నిస్ హాల్, ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఐటీ హబ్ వరకు ఫుట్ పాత్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల






**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఒక సంస్థ వ్యవస్థ అభివృద్ధిలో నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని టీం వర్క్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మంత్రి, ఖమ్మం నగరంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్ 50 లక్షలతో చేపట్టిన టేబుల్ టెన్నిస్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ తెలంగాణ రాష్ట్రంలో 5 చోట్ల మాత్రమే అందుబాటులో ఉందని, ఖమ్మం నగరంలో 6వ సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మించుకుంటున్నామని ఈ సౌకర్యం కల్పించడం వల్ల భవిష్యత్తులో ఖమ్మం నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు నిర్వహణకు కూడా పక్కా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. మన పిల్లలకు మంచి శిక్షణ అందించే విధంగా కోచ్ లను ఎంపిక చేయాలని అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు స్టేడియం ఏర్పాటు చేసేందుకు 20 ఎకరాల భూమి గుర్తించాలని మంత్రి ఆర్డీఓకు సూచించారు. వైద్య కళాశాల సమీకృత గురుకులంతో పాటు ఖమ్మంకు అందుబాటులో ఉండేలా పెద్ద స్టేడియం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి మంజూరు చేయిస్తానని అన్నారు.ఒక సంస్థ, వ్యవస్థ నడవాలంటే టీం వర్క్ చాలా ముఖ్యమని ఒక్కరి వల్ల ఏదీ సాధ్యం కాదని క్రీడల వల్ల మనం టీం వర్క్ నేర్చుకుంటామని అన్నారు. పాలన పరంగా అధికారులు ప్రజా ప్రతినిధులు బృందంగా పనిచేస్తే భవిష్యత్ తరాలకు మెరుగైన వసతులు కల్పించవచ్చని అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియం నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారని నేడు అదే స్టేడియంలో మంత్రివర్యులు వివిధ సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని ఏ ఇతర జిల్లాల్లో ఖమ్మం స్టేడియంలో ఉన్న వసతులు సౌకర్యాలు లేవని అన్నారు.క్రీడాకారుల పట్ల ప్రత్యేకమైన ప్రేమతో ఈ సౌకర్యాలు సృష్టించినందుకు మంత్రికి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని స్వీయ నియంత్రణ టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు.ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు ఐటీ హబ్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కోటి 25 లక్షలతో నిర్మించనున్న ఫుట్ పాత్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కార్పొరేటర్ లు ప్రజా ప్రతినిధులు క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు క్రీడాకారులు సంబంధిత అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం కు కృతజ్ఞతలు.. శేరిలింగంపల్లి బి.సి సంఘం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేస్తున్నందుకు కేంద్రప్రభుత్వానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు మియాపూర్ ప్రశాంత్ నగర్ లో సమావేశమైన సంఘం సభ్యులు భేరి రాంచందర్ యాదవ్, రమేష్ యాదవ్, నర్సింగ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రం లో యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన మరియు జనగణన కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో ద్వారా దేశం మొత్తం పాదయాత్ర చేసి కుల గణన ద్వారా పేద ప్రజలకి న్యాయం జరుగుతుంది అని పార్లమెంట్ లో పలు మార్లు ప్రస్తవించి కుల గణన దేశ వ్యాప్తంగా చేయాలనీ చేసిన పోరాట ఫలితంగా కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల



అధ్యక్షులు ఎల్సొజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జామిలాల్ నాయక్, ప్రెస్ ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ అబ్బాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వేణు రావు, హఫీజ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జి లింగన్న, పత్తేపురం సుధాకర్, దొంతరబోయిన నర్సింహా, చింతకాయల సుధాకర్, పానగంటి గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బోండ్ల వంశీ, ఎల్లంల యాకన్నా, సోమరాపు వెంకటేష్,రాకేష్ యాదవ్, ఉడుగు రోహిత్, కందుకూరి సంతోష్, గణేష్ ముదిరాజ్, బోనగిరి యశ్వంత్, కత్తుల రాకేష్, ముండ్ల మహేష్, పవన్ కుమార్, గోపాలదాస్ సోమేష్, ప్రిన్స తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో కొత్త కొత్తూరు సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ ప్రభంజనం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

చదువుకు మించి మంచి క్రమశిక్షణ విలువలతో కూడిన విజయం! ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాల తల్లి తండ్రుల గర్వకారణం సమాజానికి ఆదర్శం! (సమగ్ర అభివృద్ధి, ఆధునిక వసతులు, విలువలతో భోదన) ఈ కాలంలో విద్య అనేది పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థి బౌద్ధిక వికాసం, సామాజిక చైతన్యం, విద్యను ఒక అభివృద్ధి సాధనంగా మలిసిన అద్భుత విద్యా వేదికగా సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యా సంస్థలు ఒక వినూత్న తరం నిర్మాణానికి పునాది వస్తున్నాయి. విజయాల శిఖరాన్ని అదిరోహించిన ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు లోని ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కె ప్రేమ్ జస్వంత్ (561)బి చరణ్ (559)సిహెచ్ అమూల్య (558)జి సోహం(552) ఎస్ ఉష్మశ్రీ (551)మార్కులు సాధించారు. 27మంది విద్యార్థులు డిస్టింక్షన్ 26మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ మిక్కిలి జోసెఫ్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మిక్కిలి జోసెఫ్ మాట్లాడుతూ చదువు గమ్యం కాదు జీవన యానం. తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయుల అంకితభావం పాఠశాల విధానాల సమన్వయంతోనే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఎస్ ఎఫ్ ఎస్ అనేది కేవలం ఓ పాఠశాల కాదని అది విద్యార్థుల కలల కొలిమి అన్నారు. లక్ష్యాల చిగురితం, వ్యక్తిత్వ వికాసానికి ఒక మార్గదర్శిని. ఇతర పాఠశాలలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ విజయం ఒక విద్యా సంస్కృతికి నిదర్శనం అన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్ ఎస్ సి పరీక్షలలో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు అభినందన కార్యక్రమం

ాానేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.




లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో, మండలంలో ఎస్.ఎస్.సి. పరీక్షల్లో లిమండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ మరియు గురుకుల పాఠశాలల విద్యార్థుకు అభినందన కార్యక్రమం %్గానూ% నేరేడుచర్ల లో ఘనంగా నిర్వహించబడింది. క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి గారు అధ్యక్షత వహించగా, నేరేడుచర్ల మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..."లిఈ రోజు ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దే విద్యా మందిరాలుగా నిలుస్తున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక సౌకర్యాలు, విద్యా వనరులు, వాటిని సమర్థంగా వినియోగిస్తున్న ఉపాధ్యాయుల అనుభవజ్ఞానం, అంకితభావం విద్యార్థుల ప్రతిభను వెలిగించుతోంది. పట్టుదలతో పాఠశాలలకు సేవ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉత్తమ మార్గదర్శకులవుతున్నారు. లిఈ విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, దిర్శించర్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని దామరచర్ల ప్రణవి 564 మార్కులతో ప్రథమ స్థానం, చిల్లేపల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కామల్లచందు ప్రియ,నిమిషకవి. కీర్తన 563 మార్కులతో సంయుక్తంగా ద్వితీయ స్థానం లో నిలిచారు. టాపర్స్‌గా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు కలిపి రూ. 14,000/- నగదు ప్రోత్సాహకాలు లయన్స్ క్లబ్ తరఫున అందజేయడం జరిగింది. ఈ అభినందన సభలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుకరణ, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారామరెడ్డి, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, పూర్వ అధ్యక్షులు రాచకొండ అంజయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు వీరమల్ల. సత్యనారాయణ ,చింతకుంట్ల. పూర్ణచంద్రారెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, లాయర్ విశ్వనాథం, వల్లూరి శ్రీనివాసరావు ,ములగండ్ల. వెంకట్ రెడ్డి ,బసవ కోటేశ్వరరావు, తక్కలపల్లి నాగార్జున, ఉపాధ్యాయులు శౌరి, రషీద్ ఖాన్ ,నాగేష్, అనంతరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్, అక్షిత బ్యూరో:




ఈ నెల 4వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు వున్నాయి. ఇందులో వరంగల్, హన్మకొండ కలుపుకొని 11, జనగాం 2 వున్నాయి. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 5,260 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు, ఇందులో వరంగల్, హన్మకొండ పరిధిలో 4680 మంది విద్యార్థులు పరీక్ష రాస్తుందంగా, జనగామ జిల్లాలో 580 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు, ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష జరిగే కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే%ఎ%పరీక్షా కేంద్రాల వద్ద 163 అమలులో ఉంటుంది. కావున పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఊరేగింపులు, ర్యాలీ లు, ధర్నాలు, గుంపులు తిరగడం నిషేధిచబడ్డాయని, పరీక్ష పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# దళిత యువకుడిపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## దళిత సంఘాల నాయకుల డిమాండ్

ాాచేర్యాల, అక్షిత ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా మండల%శీ% వేచరేణి గ్రామం లో ఊపిరి ఉదయ్ అనే దళిత యువకుడి పై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల నాయకులు చేర్యాల సిఐ శ్రీనుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం దళిత నాయకులు మాట్లాడుతూ చేర్యాల మండలం వేచరేణి గ్రామం ఎల్ల దాస్ నగర్ కు చెందిన ఊపిరి ఉదయ్ అనే బేడ బుడగ జంగాల కులానికి చెందిన దళిత వ్యక్తిపై, ఆర్ఎస్ఎస్, బిజెపి, విహెచ్ పిఎస్, బజరంగ్ దళ్ శాఖలకు చెందిన నాయకులు ఉదయ్ ప్రకాష్ , బొడ్డు సురేష్ గౌడ్ , తౌట బాలరాజు, మెర్గోజ్ వెంకట్, తడకంటి వినయ్, పొల బోయిన సాయి, పొలబోయిన రవి, మరికొంతమంది కలిసి దళిత యువకుని బట్టలు ఊడదీసి, కర్రలతో కొట్టుకుంటూ దాడి చేసి ఊరేగింపుగా తిప్పుతూ నానా బూతులు తిడుతూ వీడియోలు తీసి వైరల్ చేసినారు. ఇది మా దళిత జాతికి అవమానకరంగా ఉందని మా మనోభావాలను విఘాతం కలిగించేలా రాజ్యాంగ విరుద్ధంగా చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడికి పాల్పడినట్లు తెలిపారు. ఈ సంఘటనకు బాధ్యులైన ప్రతి వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆక్టితో పాటు మత విద్వేషాలకు కారకులైన వారిపై తగు చర్యలు తీసుకొని, న్యాయం చేయగలరని దళిత ప్రజా సంఘాల తరఫున సిఐని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మల్లి గారి యాదగిరి , మాల మానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, సిఏ పిఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు జెరీ పోతుల పరశురాములు, కె.వి.పి.ఎస్, బిఎస్ పి, షెడ్యూల్ కులాలు, అంబేద్కర్ సంఘం , రామగుల నరేష్, భూమిగారి రాజేందర్, పుట్టరాజు, బుట్టి బిక్షపతి , సనివాల ప్రసాద్ , భూమిగారి ప్రభాకర్, మల్లిగారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# అక్షర నాగ జోస్మిత ను అభినందించిన ఆప్ నేత పసుమర్తి

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన బాబాయ్ హోటల్ నరేష్ -చాముండేశ్వరి ల కుమార్తె అక్షర నాగ జోస్మిత పదో తరగతి ఫలితాల్లో 576 మార్కులు సాధించడంతో వాసవి సేవ సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ పసుమర్తి శ్రీనివాస్ అభినందించారు. బహుమతి ప్రధానం చేశారు. ఇంటర్ లో సైతం మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.



# ఆరెగూడెంలో ఘనంగా మేడే వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అరెగూడెం గ్రామంలో సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొనకొండ ఉపేందర్ షేక్ సైదులు కే నాగేశ్వరరావు ఉపేందర్ నాగేశ్వరరావు జి శ్రీను టి చందర్రావు రేగళ్ల ఉపేందర్ ఏ శీను నాగేశ్వరరావు ఆంజనేయులు చిలువేరు ఆంజనేయులు డి వినయ్ మాజీ గ్రామ సర్పంచ్ దోనకొండ రామకృష్ణ కణతాల వెంకటేశ్వర్లు సిఐటియు మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కుల గణనకు కేంద్రం ఓకే చెప్పటం కాంగ్రెస్ పార్టీ విజయం

## – ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు.శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు తొలగించడానికి దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశారని చెప్పారు.రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసీసీ తెలంగాణ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసి దేశానికి దిక్సూచిగా మారిందన్నారు.దీని ద్వారా సామాజి రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.కుల గణన విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ బాలు నాయక్,నక్క వెంకటేశ్వర్లు ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము దాసు తులస్య రవి పిట్టల వెంకయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖకు వన్నెతెచ్చిన మధు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూనే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పని చేస్తూ తన అధికారిక సహాయకుడిగా తనతో పాటు ప్రజలకు సేవలు అందించిన మధుసూదన్ రెడ్డి సేవలు అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వద్ద అధికారిక సహాయకుడిగా పనిచేస్తూ ఏప్రిల్ 30 న పదవీ విరమణ పొందిన జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మధుసూధన్ రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎం.ఎన్.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ సర్వీస్ నుండి పదవి విరమణ పొందిన మధుసూదన్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన సహాయకుడిగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తూనే తన ఉద్యోగ ధర్మానికి కూడా న్యాయం చేకూర్చిన మధుసూదన్ రెడ్డి సేవలు అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి భార్య జ్యోతి ,కూతురు శ్రీనిధి, జిల్లా పరిషత్తు సీఈఓ ప్రేమకరణ్రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఈ నెల 4న సాంస్కృతిక ప్రదర్శన

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దగ్గరుండి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శుక్రవారం పర్యవేక్షించారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, వార్డ్ ఇన్చార్జులు గోదాల



ఈ నెల 4న బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో సౌత్ ఇండియన్ సింగర్ మంగ్లీ ఆధ్వర్యంలో సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ సాంస్కృతి కార్యక్రమం మ్యూజికల్ నైట్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లే ప్రోగ్రాం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి కావాల్సిన స్టేజి ఏర్పాట్లను జానకిరామ్రెడ్డి ,మేకల శ్రీనివాస్, గొట్టిముక్కల లక్ష్మణ్ పట్టణ ఉపాధ్యక్షుడు సికిందర్ భాష , టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ ఉన్నారు. కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజ కవర్గ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# మహిళా చట్టాలపై అవగాహన కల్పించిన షీటీమ్ బృందం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



చేర్యాల ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడి టీచర్లకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, శుక్రవారం హుస్నాబాద్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం బృందం మాట్లాడుతూ మహిళలు నిర్వహిస్తున్న విధుల గురించి, ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, మరియు చేర్యాల సిడిపిఓ రమాదేవి, సూపర్వైజర్ నాగమణి మరియు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

